నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 8, ఫిబ్రవరి 2024 16 పేజీలు








## కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు నష్టం చేసిన కెసిఆర్


8 టిఎంసిల నీటిని అప్పనంగా ఏపీకి అప్పగింత

16లో...



## అభ్యర్థుల ఎంపికలో తలమునకలు

- నియోజకవర్గానికి మూడు పేర్లు పంపిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ అవినీతే.. కాంగ్రెస్ ప్రచార హస్త్రం
- గావ్ ఛలో ఘర్ ఛలో నిర్వహణకు బీజేపీ నిర్ణయం
- 13న నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగ సభ



ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో జారీ కానున్న నేపథ్యంలో వివిధ పార్టీల అధిష్టానాలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలు అయ్యాయి. ఇప్పటికే ఆయా పార్టీల అధిష్టానాలు ఎన్నికల్లో టిక్కెట్లు ఆశించే ఆశావాహుల నుండి ధరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వడపోత కార్యక్రమం కూడా ప్రారంభమైంది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు ఇప్పటికే సమావేశాలు నిర్వహించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. ఇక ప్రకటించడమే మిగిలిపోయింది. అన్ని కోణాల్లో ఆలోచించి గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆయా పార్టీల అగ్రనాయకత్వం ఆలోచిస్తుంది. కాంగ్రెస్ పీఈసీ కమిటీ మంగళవారం హైద్రాబాద్‌లో సమావేశమై ఎవరికి టిక్కెట్లు ఇవ్వాలనే విషయమై చర్చించారు. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించి అభ్యర్థుల ఎంపిక చేసేందుకు నిర్ణయించారు. 2లో...



## మేం ఫైటర్స్

ఆరునూరైన ఈనెల 13న నల్లగొండలో బిఆర్ఎస్ సభ నిర్వహించి తీరుతాం

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

2లో..



## ఏలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ చందనాదీప్తి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఎటువంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా అలవాటు ఫార్మింగ్ డ్రగ్స్ విక్రయిస్తున్నందున, ఇటీవల ఒక మెడికల్ షాప్ పైన కేసు పెట్టడం జరిగిందనీ, ఎటువంటి మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజెక్షన్‌లు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనాదీప్తి హెచ్చరించారు.

8లో...

## ఆరోగ్యశ్రీ అమలుకు రూ.487కోట్లు

- 1800ల వ్యాధులకు వైద్యపరీక్షలు
- నిరుపేదలకు మెరుగైన వైద్యం
- వైద్యం, విద్యకు అధిక ప్రాధాన్యత

మంత్రులు రాజనర్సింహా, ఉత్తమ్, తుమ్మల







ప్రభాతవార్త, సూర్యాపేట / కోదాడ రూరల్ : విద్యావైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు రాష్ట వైద్యఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. రోగుల వార్డులలో కలియ తిరిగి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య వసతులపై వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు మాట్లాడారు. మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ .. ఆరోగ్యశ్రీ కింద రూ.1800ల వ్యాధులకు రూ.487 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీను రూ.10లక్షలకు పెంచామని అన్నారు.

# అభ్యర్ధుల ఎంపికలో తలమునకలు

**మొదటి పేజీ తరువాయి**

ఒక్కొక్క లోక్‌సభ నియోజకవర్గం నుండి ముగ్గురు పేర్లను పరిగణలోకి తీసుకుని పార్టీ అధిష్టానానికి పంపేందుకు నిర్ణయించారు. షీల్డ్ కవర్‌లో పేర్లు అందించారు. మరోసారి ఏఐసీసీ సభ్యులు చర్చించి ఎవరు ఎన్నికల్లో పోటీ చేయాలో వారి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించనున్నారు. అధిష్టానానికి పంపిన ముగ్గురి పేర్లు ఎంతో రహస్యంగా ఉంచారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కూడా వడపోయిన అనంతరమే అభ్యర్ధులను ప్రకటించనుంది. బీసీలకు కూడా సముచిత ప్రాధాన్యత ఇచ్చేందుకు నిర్ణయించారు. శాసనసభ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ప్రాధాన్యత ఇచ్చినట్లుగానే లోక్‌సభ ఎన్నికల్లో సైతం తగిన ప్రాధాన్యత ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు గ్రామగ్రామాన ప్రజలకు తెలియ పరిచి లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ మేరకు ప్రదేశ్ ఎలక్షన్ కమిటీలో ఈ అంశాలను చర్చించారు. 17 లోక్‌సభ స్థానాలకు గాను మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. ముఖ్యంగా ప్రాజెక్టు నిర్మాణాల్లో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయనున్నారు. ఈ అంశాన్ని ప్రదేశ్ ఎలక్షన్ కమిటీలో సైతం చర్చించారు. ఇదిలా ఉండగా బీజేపీ ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించింది. ఈ నెల 18న అభ్యర్ధులను ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నెల 16, 17,18 తేదీలలో ఢిల్లీలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో పార్టీ పార్లమెంట్ రిపోర్ట్ బేటీ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అభ్యర్ధులను ప్రకటించేందుకు బీజేపీ అగ్రనాయకత్వం సిద్ధమవుతుంది. ఈ లోపు సర్వేలు నిర్వహించి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు బీజేపీ కసరత్తు చేస్తోంది. అంతేకాకుండా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే లోపు గావ్ ఛలో ఘర్ ఛలో కార్యక్రమం ద్వారా ఇంటింటి ఎన్నికల ప్రచారం ప్రారంభించేందుకు బీజేపీ సమాయత్తమవుతుంది. ఈ నెల 20 నుండి 17 లోక్‌సభ స్థానాల్లో రథయాత్రలను నిర్వహించేందుకు బీజేపీ సిద్ధమైంది. ఎంపీ సీట్లను 5 క్లష్టర్‌లుగా విభజించి ఎన్నికల షెడ్యూల్ వెలువడే లోగా ఈ యాత్రలను పూర్తి చేసేందుకు తొలివిడత ప్రచారాన్ని కూడా పూర్తిగావించేందుకు బీజేపీ ప్రయత్నిస్తుంది. ఈ మేరకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. నిర్వహణ కమిటీలు, బాధ్యతల నిర్వహణకు పలు బృందాలను కూడా ఖరారు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో చోటుచేసుకున్న లోపాలను అధిగమించేందుకు వ్యూహాత్మకంగా అభ్యర్ధులను ఎంపిక చేసి ప్రచారాలు నిర్వహించి ఎన్నికల్లో గెలుచేందుకు బీజేపీ ప్రయత్నిస్తుంది. గావ్ ఛలో ఘర్ ఛలో కార్యక్రమం ద్వారా గత పదేండ్లలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను సైతం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తుంది. ఇదిలా ఉండగా టీఆర్ఎస్ కూడా నియోజకవర్గాల్లో పార్టీ సమావేశాన్ని నిర్వహించి పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేస్తుంది. నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి అభ్యర్ధుల ఎంపికలో తలమునకలైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుంది. ఈ నెల 13న నల్లగొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగసభను నిర్వహించేందుకు సాన్నహాలు చేస్తుంది. ఈ మేరకు నియోజకవర్గాల వారీగా ఇంచార్జ్‌లను నియమించారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ అగ్ర నాయకులు హాజరుకానున్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను భారీ బహిరంగకు తరలించేందుకు నాయకులు నిమగ్నమయ్యారు. ఏది ఏమైనప్పటికి లోక్ సభ ఎన్నికలపై వివిద పార్టీల నాయకులు ఫోకస్ పెట్టారు.

## ఆరోగ్య శ్రీ అమలుకు రూ.487కోట్లు



**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్‌పై వైద్యం అందాలని, అన్ని ఆసుపత్రులలో డైట్, శానిటేషన్, డ్రగ్స్ కొరత లేకుండా ఉంచాలని సూచించారు. ఏ ఒక్క రోగి కూడా బయట మందులు కొనుగోలు చేయకుండా చూడాలని రోగులకు సర్కారు దవాఖానాలపై విశ్వాసం పెంచేలా చూడాలన్నారు. ప్రభుత్వం స్టాఫ్ నర్సులను నియమించిందని, త్వరలో వైద్యాధికారుల నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సూర్యాపేటలో మెడికల్ కళాశాల సమస్యను త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. కోదాడలో రూ.26కోట్లతో 100 పడకల వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సిటీస్కాన్, టీపా, ఆల్ట్రాసౌండ్ సెంటర్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆసుపత్రుల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలోని సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడలో హైద్రాబాద్ తరహాలో వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పీహెచ్‌సీలలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. హుజూర్‌నగర్, కోదాడలో సిటీ స్కాన్, టిఫా, ఆల్ట్రా సౌండ్‌లను మంజూరు చేస్తున్నట్లు, వారంలో ఏర్పాటు చేయనున్నట్లు సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పీహెచ్‌సీలలో వసతుల కల్పన, ఏరియా ఆసుపత్రిలో కావాల్సి న వసతులపై ప్రతిపాదనలు వెంటనే అందించాలన్నారు. రెడ్లకుంట గ్రామానికి రూ.5వేల ఎకరాల సాగుకు రూ.47 కోట్లు మంజూరు చేసి టెండర్‌కు పిలిచామని, త్వరలో ఎత్తిపోతల పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మరికొన్ని లిఫ్టల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ .. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగునీరు అందేలా చూశామని, రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే నలమద పద్మావతిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరి క్రిష్టినా, కమీషనర్ అజయ్, డైరెక్టర్ ఆర్.వీ.కర్ణం, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, అదనపు కలెక్టర్‌లు సీహెచ్ ప్రియాంక, వెంకటరెడ్డి, డీఎం అండ్ హెచ్‌వో తోటాచలం, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు మురళీధర్‌రెడ్డి, కరుణకుమార్, మున్సి పల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజా ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలి: ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 7:** కొండమలేపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార క్రమాన్ని ఇన్‌చారీ జ ఎంపీడీవో విఈఎన్‌రావుతో కలిసి ప్రత్యేక పారిశుధ్య పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. గ్రామాల్లో నిత్యం రోడ్లను శుభ్రం చేయాలని, గుంతలను పూడ్చి వేయాలని, పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు మురుగు నీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. పంచాయతీ పరిధిలోని ప్రతి ఇల్లు పరిశుభ్రత పాటించేలా చొరవ చూపాలన్నారు. ఈ కార క్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఈవో వీరబాబు, ఉట్కూరి వేమన్‌రెడ్డి, రాంరెడ్డి కోట్ల సతీష్ అందుగుల ప్రవీణ్, పొట్ట లక్ష్మణ్ కందుల వెంకట్‌రెడ్డి, జితేందర్, రవినాయక్, రమావత్ రమేష్‌నాయక్, చేపూరి కార్తీక్, రమావత్ సేవా నాయక్ సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**పెద్దవూర, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**

పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీటీడీవో రాజ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను బుధవారం డీటీడీవో రాజ్ కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి విద్యార్థులకు అమలవుతున్న వంద రోజులు ప్రత్యేక ప్రణాళికను పరిశీలించారు. విద్యార్థుల తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠవాల హెచ్ఎం డి బాలాజి నాయక్ ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, కృష్ణ, షబ్బీర్, సంధ్య, సురేందర్, శాంతి, రామయ్య పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో



**పెద్దవూర, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**

అంగన్‌వాడీలే కేంద్రంగా ఆరోగ యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ గౌసియా బేగం అన్నారు. మంగళవారం మండలంలోని చలకుర్తి సెక్టారు పరిధిలోని తుంగతుర్తి అంగన్‌వాడీ కేం ద్రంలో బేటీ బచావో బేటీ పడావో, పోషణ పట్వాడ, పోషణమాసం, అక్షరాభ్యాస కార యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సి న పోషక నియమాల గురించి వివరించారు. ఈ కార యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమణ, ఏఎన్ఎంలు సైదమ్మ సత్యమ్మ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ సెక్రటరీగా వల్లపు వేణు వర్మ



**తుంగతుర్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**

సూర్యపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల శామ్యూల్ ఆదేశానుసారం. తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆదేశాలతో తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ సెక్రెటరీ గా వెంపటి గ్రామానికి చెందిన వల్లపు వేణు వర్మ ను నియమించిన తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వీరబోయిన గంగరాజు యాదవ్ నియమించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి టౌన్ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు ఉపాధ్యక్షులు వీరబోయిన లింగమల్లు, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఉప్పుల లింగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు వీరబోయిన శ్రీశైలం, మామిడి నరేష్, ఉప్పుల శ్రీనివాస్, వీరబోయిన మహేష్, మెంతబోయిన లింగయ్య, జటంగి మహేష్, బయ్య లింగయ్య, యువజన కాంగ్రెస్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బాలు నాయక్


కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, హరినాయక్, రవినాయక్, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం రోటి గడ్డ తండాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, సిసి రోడ్లు గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడానికి దోహద పడుతుందని చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న తాగు, సాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి తీరుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రోటిగడ్డ తాండ సర్పంచ్ ఇస్లావత్ పద్మ పూల్ సింగ్ నాయక్, ఎంపీపీ

# శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

-దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి07,ప్రభాతవార్త:**



ఈ నెల 14వ తేది నుండి 18వరకు మండలంలోని బాలాజీనగర్‌తండా గ్రామంలో జరగనున్న శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహోత్మవాల పోస్టర్ ఆవిష్కరణను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చేతుల మీదగా బుదవారం నాడు విడుదల చేశారు,అనంతరం దేవస్ధాన కమిటి ఛైర్మన్ బన్సిలాల్ మాట్లాడతూ శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి జాతర గ్రామంలో వారం రోజులు పాటు జరుగు కార్యక్రమాలకు మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేరా సత్యానారయణరెడ్డి,మాజీ సర్పంచ్ రామచంద్రు నాయక్, మాజీ ఎంపిటీసీ సంగునాయక్, దేవాలయ కమిటి వైస్ ఛైర్మన్ రమేష్ నాయక్. ఉదానాయక్, హతీరాం, సూదాకర్, రాజు పాల్గొన్నారు.

# విద్యార్థినీల ఆత్మహత్యలకు కారణమైనవారిని శిక్షించాలి

...ఎమ్మార్పిఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ డిమాండ్

**దేవరకొండ,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



భువనగిరి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో భవ్య,వైష్ణవి 10వ తరగతి విద్యార్థినిల ఆత్మహత్యలకు కారణమైన ఎంతటివారైనా సరే విచారణ జరిపించి వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పిఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ బుధవారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో భద్రత లోపించిందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలల్లో బాలికల ఆత్మహత్యలు పెరిగి పోతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకొన్న విద్యార్థినిల తల్లిదండ్రులకు న్యాయం జరగాలని కోరారు. లేనిఎడల తెలంగాణ రాష్ట్ర గురుకుల కార్యదర్శి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా ఎల్లేష్ మాదిగ హెచ్చరించారు.

# తల్లిని చంపిన తాగుబోతు

**అనంతగిరి ప్రభాతవార్త:**



తమ్మరబండపాలెం గ్రామం సుందరయ్య కాలానికి చెందిన పుట్టబంతి వీరేశం కొంత కాలంగా త్రాగుడుకు బానిసై తన భార్య శిరీష ను శారీరకంగా, మానసికంగా వేధించడం వలన తన పుట్టింటికి వెళ్ళిపోయింది. వీరేశం తల్లి అయిన పుట్టబంతి రాములమ్మ(70) ఇదరు కలిసి తమ్మరలో కిరాయికి రూమ్ తీసుకొని ఉంటున్నారు. మంగళవారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో వీరేశం బాగా మద్యం సేవించి మద్యం మత్తులో తన తల్లి రాములమ్మతో గొడవపడి గొంతు నులిమి చంపాడని, మృతురాలి కూతురు నల్లగొండ రమణ, భర్త మహేష్ ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అనంతగిరి ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు.

# త్రాగునీటి సమస్య లేకుండా చూసుకోండి

....గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల అవగాహన సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిశివ ఫంక్షన్ హాల్‌లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో నియోజకవర్గ స్థాయి అవగాహన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ,డివిజన్ అధికారులు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వచ్చేది వేసవికాలం కావడంతో దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు ఇతర సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీలలోకి వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు.ప్రజలతో సమన్వయం చేసుకొంటూ సమస్యల పరిష్కారం చూపాల్సిన బాధ్యత ముఖ్య అధికారులపైన ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా భాగస్వాములై ప్రజలకు చేరువై పాలన అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో వివిధ మండలాల ఎంపిపిలు, జెడ్పీటిసిలు,పిఏసిఎస్ చైర్మన్‌లు, ఎంపిటిసిలు, మండల అధికారులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, ఒకరికి తీవ్రగాయాలు

**మునగాల, ప్రభాతవార్త :**





రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని తాడ్వాయి స్టేజీ వద్ద చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. నేలచెరువు మండలం వేములతండా గ్రామానికి చెందిన పీ.శ్రీను (45), చిర్రాల మండలం పాత్యానాయక్ తండా వెళ్ళి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కల్వర్ట్‌కు ఢీ కొట్టడంతో శ్రీను అక్కడిక్కడే మృతిచెందగా భార్య మాలతి తీవ్ర గాయాలపాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# ఘనంగా స్వపరిపాలన కార్యక్రమం

**అనంతగిరి ప్రభాతవార్త:**



బుధవారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపురం నందు స్వపరిపాలన కార్యక్రమంను ఘనంగా జరుపుకున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వోరుగంటి రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓగా జీ.నవ్య 5వ తరగతి, ఎంఈఓగా ఎస్.కీర్తి 4వ తరగతి, హెచ్ఎంగా ఆర్.ఉదయ్‌కిరణ్ 5వ తరగతి, ఉపాధ్యాయులుగా కే.లక్ష్మణ్, ఆర్.సుజాత, సంగీత, వేణుగోపాల్, జశ్వంత్, లక్ష్మీనరసింహా, జయరాం, పీఈటీగా సాయిరాం, నాగారు తదితరులు వారి వారి బాధ్యతలను స్వీకరించారని తెలిపారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి వినతిపత్రం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మునగాల ప్రభాతవార్త:** ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను 30 పడకల హాస్పిటల్‌ను మంజూరు చేయలని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి సహకారంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మండల కాంగ్రె స్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యలక బిందు నరేందర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈధారాపు తదితరులు పాల్గొన్నారు.




**పత్రికా ప్రకటన**

మారగోని గణేష్ తండ్రి అంజయ్య గ్రామం బోడంగిపర్తి మండలం చండూరు జిల్లా నల్లగొండ తెలంగాణ రాష్ట్రం పదవ తరగతి మెమో (TC),(S S C NO 878731 ) (SSC memo)Roll no(1427104955) ఇంటర్ మెమో ( Rollno1621248614) బోడంగిపర్తి నుండి చండూరుకు బైక్ పై వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయాయి దొరికిన వారు ఈ కింది నెంబర్ కి సమాచారం ఇవ్వగలరు

**cell no : 6305793140**

# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కోకన్వీనర్ దొడ్డా వెంకటయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో వామపక్ష రైతు సంఘాల సమావేశం మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్నా రైతాంగ, కార్మిక, ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వాసులను కే ంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల పరం చేస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరుగు దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్, బెల్లంకొండ వెంక టేశ్వర్లు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, ముత్యాలు, నాగటి రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆక్వా డెవిల్స్ ఆధ్వర్యంలో ఈతల పోటీలు

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

అక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 24వ కృష్ణా రివర్ క్రాస్ ఈతల పోటీల్లో కోదాడ వాసులు సత్తా చాటారు. విజయ వాడ దుర్గా ఘాట్‌లో జరిగిన పోటీల్లో కోదాడకు చెందిన కట్టా వెంకటేశ్వర్లు, వంగవీటి సుదర్శన్, బండారు ఆనంద్, మేకల వెంకటరెడ్డి, తొగరు వినోద్‌లు 1.5 కిలోమీటర్ల దూరాన్ని 57, 57, 58, 53, 36 నిమిషాల్లో విజయవంతంగా ఈదారు. వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. మహిళలు సైతం పాల్గొన్నారు. అసోసియేషన్ లైఫ్ చైర్మన్ మాజీ ఎంపి గోకరాజు గంగరాజు, దివీస్ ల్యాబ్ డైరెక్టర్ దివి మధుసూదన్‌రావు, క్రికెటర్ ఎంఎస్‌కె ప్రసాద్, లైలా గ్రూప్ కంపెనీ డైరెక్టర్ గోకరాజు ఆదిత్యవర్మలు హాజరై విజేతలకు సర్టిఫికెట్, మెడల్స్ ప్రధానం చేశారు. వచ్చే సంవత్సరం నుండి జరిగే పోటీల్లో కోదాడ ప్రాంతం నుండి ఎక్కువ మంది పాల్గొనాలని నిర్వాహకులు కోరినట్లు స్థానికులు వివరించారు.



# సమ్మెను విజయవంతం చేయండి

*నడిగూడెం, ఫిబ్రవరి 07,(ప్రభాతవార్త):*



ఈ నెల 16న జరిగే గ్రామీణ కార్మిక కర్షక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో బుధవారం ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఉపాధి కూలీకి 200ల రోజులు పనిదినాలు రూ.600లు వేతనం ఇవ్వాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిం చాలని కోరారు. స్వామినాథన్ కమీషనర్ సిఫార్సులు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను తీసుకురావాలని చేసే ఆలోచన విరమించ చేసుకోవాలని కోరారు. కార్మికుల హక్కులను కాలరాసే విధానాలను విడనాడాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే సమ్మెలో కార్మి కులు, రైతులు, అంగన్‌వాడీలు, వీఏవోలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యో గులు, గ్రామపంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపయ్య, పిచ్చయ్య, గోపాల్, వెంకటి, నర్సయ్య, కనకారావు, రాణి, వెంకటమ్మ,పాల్గొన్నారు.

# సహజ పద్ధతులతో చీడ, పీడలను నివారించవచ్చు

*నడిగూడెం, ఫిబ్రవరి 07, (ప్రభాతవార్త) :*



సహజ సిద్ధ పద్ధతులతో వరిలో ఆశించిన చీడ పీడలను నివారించవచ్చునని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మలుగూరు గోపి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో సిరిఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వరిపంటలో కాండం తొలుచు పురుగు, ఆకుమట్ట పొరుగు, అగ్గితెగులు ఆశించి పంటలను నష్టపరుస్తున్నాయని, పురుగుల దశలను బట్టి తెగుళ్ళ దశలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. వేప ఆకుల కషాయం, తూటికాడ, వావిలాకు కషాయం, ఆవుమూత్రం, ఇంగువ ద్రావణం, పుల్లటి మజ్జిగలను పిచికారి చేసి సమర్ధవంతంగా నివారించవచ్చునని అన్నారు. భూసారం పెరగాలంటే జీవమృతం, ఘనజీవామృతం ఉపయోగించాలన్నారు. రైతులంతా సహజ సిద్ధ పద్ధతులను పాటించారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న, వెంకటయ్య, భద్రయ్య, రమేష్, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల కోసం దరఖాస్తులు ఆహ్వానం

*మునగాల ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో గల రామలింగేశ్వర రంగనాయక దేవాలయంకు, మాధవరం గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంకు ధర్మకర్తల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల దేవాదాయ శాఖ అధికారి వెంకట చలపతి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసక్తిగా ఉన్నవారు నేటి నుండి 25 రోజుల వ్యవధిలో సహా కమీషనర్ దేవదాయ శాఖ వారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పారిశుద్ధ్య పనులు తనిఖీ

*మునగాల, ప్రభాతవార్త :*





మండల పరిధిలోని రేపాల గ్రామంలో మండల ప్రత్యేక అధికారి డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి వెంకటరెడ్డి బుధవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు మౌళిక వసతుల కల్పనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్ ప్రాథమిక వైద్యశాలను, పాఠశాలను, నర్సరీలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో గోపాల్‌రెడ్డి, కార్యదర్శి బ్రహ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

*చిలుకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*



మండలంలోని సీత్లాతండ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ కృష్ణ నాయక్ ప్రారంభించారు. ఎంపి ల్యాడ్స్ నాలుగు లక్షల రూపాయల నిధులతో గ్రామంలోని ఇస్లావత్ మంగ్యా ఇంటి నుండి, ఇస్లావత్ బాలు ఇంటి వరకు సిసి రోడ్డునిర్మాణ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ్ కుమా రెడ్డి, ఉత్తమ్ పద్మావతిరెడ్డి సహకారంతో ఇంకా ఎరో అభివృద్ధి పనులు చేపడ తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దీరావత్ మంగమ్మ సైదులు, దూదియా, రాము, లచ్చిరామ్, మల్సూర్,బాను, శ్రీనివాస రావు, అనీల్, మోరళి, నాగేశ్వరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం


*చిలుకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*



ఎండిపోతున్న రైతుల పొలాలను కాపాడేందుకు సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయించడం పట్ల రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మారెడ్డి చిత్రపటాలకు మండలంలోని రామాపూరం గ్రామ ప్రజా ప్రతినిధులు, రైతులు ఆర్కేమేజర్ కాలువలో పాలాభిషేకం నిర్వహించి వారికి దనంయవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జనపనేనిజానకి కృష్ణారావు, మండలపార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, షేక్ హుస్నా,వీరయ్య, వెమూరి శ్రీను, నరసింహారావు, లింగయ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగ పరీక్ష కేంద్రం తనిఖీలు

*నడిగూడెం, ఫిబ్రవరి 07,(ప్రభాతవార్త):*



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రయోగ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు లక్ష్మయ్య ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు ఈశ్వర్, నరేందర్ తనిఖీ చేశారు. విద్యార్థులుచ ఏస్తున్న ప్రయో గాలను పరిశీలించారు. ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ సూపరింటెండెంట్ ఎం.సోమయ్య, ఎగ్జామినర్స్ శ్రీనివాసరెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి



***నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:***

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా పార్టీ ఎవరిని బరిలో నిలిపిన భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని రత్న ఫంక్షన్‌హాల్ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి మహిళా కాంగ్రెస్ కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అవకాశం కల్పిస్తున్నామని గొప్పలు చెబుతూ నిరంతరం మహిళలపై వేధింపులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి కార్పొరేట్‌శక్తులకు కొమ్ముకాస్తున్నాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లాకమిటీలు బ్లాక్ అధ్యక్షులు మండల కమిటి అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, వార్డు అధ్యక్షుల కమిటీలను పూర్తి స్థాయిలో నియమించి క్షేత్ర స్థాయిలో మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు మహిళల అభి వృద్ధి కోసం పెద్దపీట వేసిందని అన్నారు. మెనిఫెస్టో గురించి మహిళల అభిప్రాయాలను సేకరించి, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు అత్యధిక స్థానాలు పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా సునీతరావు పార్టీ అధినాయకత్వాన్ని కోరారు. 17 స్థానాలకు గాను 15 స్థానాలలో గెలుపు పొందుతామని అన్నారు. జిల్లా అధ్యక్షులు గోపగాని మాధవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో మహిళా కాంగ్రెస్‌పార్టీ కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కో ఆర్డినేటర్ నీలం పద్మ, స్టేట్ జనరల్ సెక్రటరీ సుకన్య, సూర్యాపేట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగఢ అనురాధ, అదిత స్వప్న, జిల్లా కార్యదర్శి షేక్ జాను, రామేశ్వరి, అరుణ, నల్లగొండ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రూప, దాసరి ప్రీతి ప్రశాంత్, కార్యదర్శి ఎగ్గడి సుజాత, సూరెడ్డి సరస్వతి, టి. లక్ష్మి, వి.పద్మ, ఉదయశ్రీ, గడిగ హిమబిందు, సౌజన్య, లలిత, రాములమ్మతో పాటు పార్లమెంట్ పరిధిలోని ఆయా జిల్లాలకు చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, జిల్లా కమిటీల సభ్యురాలు, మండల అధ్యక్షురాలు, పట్టణ అధ్యక్షరాల్లు, వార్డు అధ్యక్షరాళ్లతో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా 18 అడుగుల అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ శోభాయాత్ర



***నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:***

నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ హనుమాన్ నగర్‌లో శ్రీ భక్తాంజేయ స్వామి దేవాలయంలో నెలకొల్పనున్న 18 అడు గుల అభయాంజనేయ స్వామి ఏక శిలా విగ్రహాన్ని బుధవారం పట్టణంలోని మర్రిగూడె బైపాస్ వద్ద మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి జెండా ఊపి శోభయాత్రను ప్రారంభించారు. ఘనంగా 18 అడుగుల అభయాంజనేయ స్వామి ఏకశిల విగ్రహాన్ని హైద్రాబాద్ రోడ్ మర్రిగూడెం ఎల్లమ్మ గుడి వద్ద నుండి సన్నయే మేళ్ళ తాళాలతో, కోలాట, భజన బృందాలతో పాతబస్తీ హనుమాన్ దేవాలయం వరకు శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. శోభయాత్ర వచ్చే దారిలో వివిధ కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులు, దేవాలయ కమిటి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి చుట్టుప్రక్కల కాలనీ మహిళలు మంగళహారతులతో వచ్చే రథానికి పూలతో స్వాగతం పలుకుతూ కనివిని ఎరుగని రీతిలో మహిళల తోటి భక్తి శ్రద్ధలతో శోభయాత్ర నిర్వ హించారు. ఈ యాత్రలో హనుమాన్ వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ట్రస్ట్ సభ్యులు వివిధ రాజకీయ నాయకులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి శోభయాత్ర ఆలయానికి చేరుకుంది పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిండికి అంబులెన్స్‌కై ఎమ్మెల్యేకు వినతి

***డిండి, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త***



డిండి మండలంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ హాస్పిటల్‌కు అంబులెన్స్‌ను కేటాయించాలని కోరుతూ బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు బుధవారం ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు ఎఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కి, జిల్లా వైద్యాధికారికి, జిల్లా కలెక్టర్‌కి, అప్పటి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, కానీ వారు ఎవరు కూడా డిండి మండలానికి అంబులెన్స్ ను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిండి మండలం 765 జాతీయ రహదారిపై ఉండడం చేత ప్రతిరోజు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి మండల పరిధిలోని గ్రామాలలో పాముకాటుకు గురైన ప్రసవ సమయంలో గర్భిణీలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆరోగ్యం వికటించిన సమయాల్లో హాస్పిటల్ కి వెళ్ళేసరికి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. డిండి మండలానికి అంబులెన్స్ కేటాయించి మండల ప్రజల ప్రాణాలను కాపాడాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) పక్షాన కోరుతున్నట్లు చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎఐవైఎఫ్ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, దేవరకొండ నియోజకవర్గ పట్టణ అధ్యక్షులు ఏషామోని మల్లేష్, మధుకర్‌నాయక్, సైదులు పాల్గొన్నారు.

# నేడు నకిరేకల్‌లో బిఆర్ఎస్ ముఖ్యనేతల సమావేశం

***కట్టంగూర్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త***

నియోజకవర్గకేంద్రమైన నకిరేకల్ పట్టణంలోని సువర్ణగార్డెన్‌లో గురువారం ఉదయం పదిగంటలకు నకిరేకల్ నియోకవర్గ బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నియోకవర్గ ఇన చార్జి చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన జరుగుతుందని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశంలో రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తీసుకోవలసిన నిర్ణయాలు,కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కృష్ణా నది నీటి పంపకాలను కెఆర్ఎంబికి అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 13ననల్గొండలో జరుగు బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ గారి భారీ సభను విజయవంతం, తదితర భవిష్యత్తు కార్యాచరణ పై సమీక్ష ఉంటుందన్నారు. కావున మండలం లోని అన్నిగ్రామాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,గ్రామశాఖ, మండల శాఖ నాయకులు విధిగా హాజరుకావాల్సిందిగా ఊట్కూరి ఏడుకొండలు కోరారు.

# కోతుల బెడదను నివారించాలి

***నడిగూడెం, ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:***

మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉన్నందున నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గుంపులు, గుంపులుగా గ్రామంలో కోతులు సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పలువురిని గాయపరుస్తున్నాయి. పాఠశాలలో సైతం ప్రవేశిస్తున్నాయి. కిరాణా షాపుల్లోకి ప్రవేశించి వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకోకముందే అధికారులు స్పందించి కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

నల్లగొండ వార్త

# ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం

***కట్టంగూర్,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త***



మండలవ్యాప్తంగా ఈనెల 7వతేదీ నుంచి 14వ తేదీవరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల కొరకు స్పెషల్‌డ్రైవ్‌ను బుధవారం ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సూచనల ప్రకారం నిర్వహించే ఈకార్య క్రమాన్ని మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విజయేందర్ రెడ్డి, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, పంచాయతి కార్యదర్శి వడ్లకొండ అశోక్,ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, పంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకిరాములు,కాపుగంటి శ్రీను,యర్కల సత్తయ్య,కానుగు వెంకన్న, రెడ్డిపల్లి సైదమ్మ,నర్సింగ్ శ్రీను,అంగన్‌వాడీ,ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

# నీటిపారుదలశాఖ అధికారుల సర్వే

***డిండి, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త***



మండలంలోని ప్రతాప్ నగర్,గొనబోయినపల్లి గ్రామాల రైతుల చిరకాల కోరిక ఏదైనా వుంది అంటే అది డిండి ప్రాజెక్ట్ నుండి వచ్చే నీరు కోసం తూము ఏర్పాటు అనే అంశం మాత్రమే.ఎన్నో సంవత్సరాల సమస్య(తూము ఏర్పాటు) మన గ్రామాల రైతులకు,ప్రజానీకానికి ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గ్రామానికి విచ్చేసినప్పుడు తూము ఏర్పాటు చేయిస్తానని హామీ ఇవ్వడంతో పాటు బుధవారం రోజున నీటి పారుదల శాఖ ఇఇ,ఏఇ ఎనకుంటా నుండి చౌతార్పు వరకు మన గ్రామ నాయకులతో కలిసి సర్వే నిర్వహించాలని అధికారులను అదేశించినారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ.జెఇ ఫయాజ్,వర్క్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి,మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మితిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లయ్య, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

***నూతనకల్,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పిఎస్ మహిళ సీనియర్ నాయకురాలు రమణమ్మ మాతృమూర్తి బుధవారం మృతి చెందగా, తెలంగాణ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నాయకత్వంలో మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి , ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా జాతీయ అధ్యక్షురాలు ఆకారపు రుక్కమ్మ, రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు చింతా బాబుమాదిగ,గంటా సుదర్శన్ మాదిగ, ఎల్బీనగర్ ఇన్చార్జ్ కూరపాటి జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ, జిల్లా నాయకులు, స్వామి ఉన్నారు.

# వరి పంట పొలాల గురించి రైతులకు అవగాహన

– జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్

మునుగోడు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలపరిధిలోని సింగారం గ్రామంలో వరిపంట పొలాలను బుధవారం జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ సందర్శించి ప్రస్తుత వరి పంటను ఆశించే తెల్ల తెగులు, ఎరువుల యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన కల్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉత ్పత్తి దారుల సంఘం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సంఘం ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పొందవచ్చన్నారు. పండించిన పంటలను ఈసంఘం కొనుగోలు చేయడం వలన రైతులకు మంచి ధర లభిస్తుందన్నారు. నాబాడ్ సహకారంతో యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్, వరినాటు యంత్రాలు, పంటకోత యంత్రాలు, డ్రోన్లు, పంట నిల్వ ేయడానికి కోల్డ్ స్టోరేజీలు, పండించిన పంటలు ఆరబెట్టుకోవడానికి సోలార్ డ్రాయర్లు రాయితీపై పొందవచ్చని



రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుధగాని శ్రీనివాస్‌గౌడ్, ఏఈవో నరసింహ, రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో కర్నాటి రాంబాబు,రైతులు కట్ట సుధీర్‌రెడ్డి, దేప జాన్‌రెడ్డి, సోమగాని రామస్వామి, చంద్రమౌళి, శ్రీనివాస్, రావుల వెంకటమ్మ, కారింగు వెంకన్న, శేఖర్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మర్రిగూడ,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండలంలోని మేటి చందాపురం ప్రాథమిక పాఠశాలలో బుదవారం స్వపరిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు స్వప్న పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో మెరిశారు. తమ స్కూల్ విద్యార్థుల వేషధారణను చూసి ఉపాధ్యాయుల తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్ పాల్గొని విద్యార్థుల ప్రతిభను చూసి మెచ్చుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై అవగాహన

నూతనకల్,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ఈ నెల 12వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ (ఎన్‌డిడి) కార్యక్రమంపై మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,సైన్స్ ఉపాధ్యాయులకు బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ కీసర అశ్రితరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ నులి పురుగు నివారణ మాత్రలు అందేలా ప్రధానోపాధ్యాయులు,సైన్స్ ఉపాధ్యాయులు ,ఆరోగ్య సిబ్బంది విద్యార్థులపట్ల జాగ్రత్త వహించాలన్నారు. మాత్రల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసి ,వారు మాత్ర వేసుకునే విదంగా ఉపాద్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. మాత్రలను వయసుకు తగినట్లుగా ఎంత నమూనాలో ఉపయోగించాలి అనే విషయంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి తారమ్మ, మాణికమ్మ, చిన్ని ,ప్రధానోపాద్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రులను సన్మానించిన చైర్మన్ గెల్లి అర్చన రవి, నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో బుధవారం నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేసిన రా ష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సి ంహ, వ్యవసాయశాఖ మ ంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు హుజూర్‌నగర్ ము న్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి బొకే ఇచ్చి శాలువాతో ఘన సన్మానం చేశారు. అలాగే జాన్‌పహాడ్ ముజావర్ సయ ్యద్ జానీ, మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఎస్‌కె.సైదా, టిపిసిసి మాజీ జాయింట్ సె క్రటరీ అజీజ్‌పాషా, కాంగ్రె స్ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి తదితర నాయకులు మంత్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ టికెట్‌ని చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఇవ్వాలి

నూతనకల్,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:

భువనగిరి పార్లమెంట్ టికెట్‌ని రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మరికంటి నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో లేకపోయినా ప్రతి కార్యకర్తకి అండగా ఉంటూ ఎవరికి, ఏ కార్యకర్తకు ఆపద కలిగినా నేనున్నానంటూ తనదైన శైలిలో సహాయం చేసి



కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను కాపాడుతూ ప్రతి కార్యకర్త గుండెల్లో ముద్ర వేసు కున్న ఘనత చామల కిరణ్‌కుమార్ రెడ్డిదని అలాంటివారికి పార్లమెంట్ టికెట్ ఇచ్చినట్లైయితే పార్లమెంటు నియోజక వర్గానికి న్యాయం జరుగు తుందని, అభివృద్ధి చెందుతుందని అన్నారు. అన్ని విధాలుగా ఆలోచించి సమర్థుడైన కిరణ్‌కుమార్‌రెడ్డికి అధిష్టానం టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం...



కొండమల్లేపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో బుధవారం స్వయం పరిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భం గా విద్యార్థులు జిల్లా కలెక్టర్‌గా, ఎస్పీగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా, వివిధ వేషధారణలో చక్కగా ఆకట్టుకున్నారు. ఉపాద్యాయులుగా మారి తమ సహచర విద్యార్థులందరికి చక్కగా పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా తమ అనుభవాలను పంచుకున్నారు.. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్స వాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ మట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న చాచా నెహ్రూ బాటలో విద్యార్థులు నడవాలన్నారు. ఈ కార ్యక్రమంలో కొర్ర లోక్యానాయక్, సముద్రాల సీనయ్య, నీరజ, సౌజన్య, జగదీష్, రమాదేవి, చంద్రయ్య, జనార్ధన్‌రెడ్డి, శ్రీపతిరావు, అక్కిరెడ్డి ఈదయ్య, ఎబినేజర్ ఉమామహేశ్వరీ, సూర్య, నహిదశమి దేవకుమార్, అశోక్‌కుమార్, సీతారాం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## నిద్రావస్థలో పొనుగోడు జిపి సిబ్బంది


బిసి నాయకుడు ధనుంజయనాయుడు



**గరిడేపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారని ..కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు జాతీ య నాయకుల విగ్రహాల ముసుగులు తొలగించకపోవడం శోచనీయమని బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన పొనుగోడులోని ఒక జాతీయ నాయకుడికి ఉన్న ముసుగులు తొలగించకపోవడాన్ని చూసి తక్షణమే గ్రామపంచాయితీ సిబ్బంది స్పందించి గ్రామంలో ఉన్న అన్ని పార్ట్ీల దిమ్మెలు, అన్ని రాజకీయపార్టీల జాతీయ నాయకుల విగ్రహాలపై ఉన్న ముసుగులు తొలగించాలని ఆయన కోరారు. గత పాలకవర్గం ఆపని చేయలేకపోయిందని, కనీసం ఇపుడు బాధ్యత తీసుకున్న స్పెషల్ ఆఫీసర్లు ఆపని చేయాలని స్థానికులైన చైతన్యవంతమైన యువత స్పెషల్ ఆఫీసర్లతో సక్రమంగా పని చేయించాలని సాధ్యమైనంత త్వరలో గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, గ్రామీణప్రాంత సమస్యలు పరిష్కా రం కావాలంటే వార్డు మెంబర్ మొదలు గ్రామపంచాయితీ సర్పంచ్ వరకు పాలకవర్గం ఉంటేనే ప్రజలకు వెసులుబాటుగా ఉంటుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తెరగాలని ఆయన కోరారు. ఆయన వెంట బిసి నాయకులు యల్లబోయిన సింహాద్రి, చిలకరాజు శ్రీను ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణ, మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు తహసిల్దార్ నాగారు ్జనరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 56 కళ్యాణలక్ష్మి చెక్కులు, 10 షాదీముబారక్ చెక్కులు సంబందిత లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుధా, కమలాకర్, కౌన్సి లర్లు కోతి సంపత్‌రెడ్డి, ఒరుగంటి నాగేశ్వరరావు, యరగాని గురవయ్య, ములకలపల్లి రాంగోపి, వీర్లపాటి గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, చిలకబత్తిని సౌజన్య, జక్కుల శంభయ్య, గంగరాజు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పంట పొలంలోనికి మురికి నీరు వదులుతున్నారంటూ ఫిర్యాదు

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలో రెండవ వార్డులో తన పంట పొలంలోనికి మురికి నీరును సమీప నివాసితులు వదులుతున్నారని నివాసితులు, రైతు సందుల బాలరాజు ప్రత్యేక అధికారి దినకర్‌కు గ్రామసభలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పల్సర్ గత ఆరు నెలల నుండి మురికి నీరును పొలాల్లోకి వదులుతున్నారని ఈ విషయంపై స్పందించాలని కోరారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయగా, పలువురు అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా వెన్నపూసల భవ్య, జిల్లా కలెక్టర్‌గా రాచకొండ శరణ్య, డీఈవోగా కొంపెల్లి భార్గవి, డిప్యూటీ డీఈఓ మునుగోటి శృతి, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా హిందీ, గణితశాస్త్రం బోధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాచకొండ ప్రణవి, సరస్వతిలకు పిఏసిఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బహుమతుల ప్రధానం చేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాని విద్యార్థులకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదేళ్ళ పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, పాలకవర్గ మాజీ సభ్యులను



పాఠశాల విద్యా కమిటి చైర్మన్ జాల యాదగిరిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి రమేష్, ఉపాధ్యాయులు యాదయ్య, ఆనంద్, రామకృష్ణ, సూర్యప్రకాష్, నీరజ,రాజు, మధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల సౌకర్యార్థం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు కొనుగోలు చేసిన బీరువాను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో దామనూరి పృథ్వి, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.




# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత

*చిట్యాల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:*





ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న రెండు లారీలను బుధవారం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు పట్టుకొని చిట్యాల పోలీసులుకు అప్పగించారు. ఇట్టి లారీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు మండలానికి చెందిన నిమ్మల సుమన్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను తన రెండు లారీలో నింపుకొని భద్రాచలం నుంచి హైద్రాబాద్‌కు తరలిస్తుండగా చిట్యాల క్రాస్‌రోడ్ వద్ద టిఎస్‌యండిసి వారు పట్టుకొని పోలీస్ వారికి అప్పగించినట్లు తెలిపారు.

# విద్యార్థులు ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలి

*చిట్యాల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళా పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న కోడి భవ్య (15) గాదె వైష్ణవి (15) అను ఇద్దరు విద్యార్థినులు హాస్టల్ ల్లో ఉరేసుకొని శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. సాయి కృప డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఈ ఘటన చోటు చేసుకుందని విద్యార్థినులను కౌన్సిలింగ్ పేరుతో పిఈటి, వార్డెన్,



ఆటో డ్రైవర్లు కలిసి నిబంధనలకు విరుద్ధంగా విచారణ చేశారని అన్నారు. కనీసం విద్యార్థినుల తల్లి దండ్రులకు తెలియజేయలేదని ఈఘటన వారం రోజులుగా జరుగు తున్నప్పటికి పై అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్ళలేదని అన్నారు. కౌన్సిలింగ్ పేరుతో విద్యార్థులు మనస్థాపానికి గురయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబాలను ఆదుకుని ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# బ్రహ్మోత్సవాల నిర్వహణపై ప్రత్యేక సమీక్షా సమావేశం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*



తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వారి ్షక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ నెల 14 నుండి 21 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల నిర్వహణపై బుధవారం సచివాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ మరియు ఇతర అధికారులతో బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్, దేవస్థాన ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఇతర అధికారులు, అర్చకులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7 నుండి 14 వరకు నిర్వహించనున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని పలు వార్డులలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎండి. సుభానుద్దీన్ ఆధ్వర్యంలో ప్రారంభ మయ్యాయి. గ్రామ పంచాయితీ సిబ్బంది పలు వార్డులలో డ్రైనేజీలను శుభ్ర పరిచారు. కార్యక్రమాన్ని అన్ని వార్డులలో కూడా అమలు చేస్తామని ఆయన అన్నారు.

# బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం

*చిట్యాల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:*



తమతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం చేసి అండగా మేమున్నామని ఆదర్శంగా చిట్యాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన 1988 89 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారితో కలిసి చదివిన పట్టణానికి చెందిన నూనె శ్రీనివాస్ అనారోగ్యానికి గురై కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక అతను చికిత్స చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన బాల్య మిత్రులందరూ కలిసి రూ. 10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో సిరిగిరి దశరథ రెడ్డి, గంజి వెంకటేశం, చిరుమర్తి యాదయ్య, ఏళ్ళ వెంకన్న, కూరెళ్ళ యాదయ్య, పెల్ల వెంకన్న, ఏల మల్లేష్, దాడి అరుణ, గడ్డం వరలక్ష్మి, కోడి జానకి తదితరులు ఉన్నారు.

# పెరుమాళ్ళ శౌరిబాబు మృతికి పలువురి నివాళి

*కట్టంగూర్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన పెరుమాళ్ల శౌరిబాబు ఆకస్మికంగా మృతి చెందడంతో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు వేర్వేరుగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శౌరిబాబు మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,చెరుకు యాదగిరి, మేడి ఇద్దయ్య, మిట్టపల్లి శివ, గట్టిగొర్ల సత్తయ్య, ముక్కాముల శేఖర్,మర్రి రాజు,బొడ్డుపల్లి సైదులు, గోశిక అంజన్‌కుమార్,గాదగోని వెంకన్న, బొల్లెద్దు యాదయ్య, ఏకుల సైదులు, చెరుకు శ్రీను, కోమటి దశరథ,ఈసం లింగయ్య,ఐతగోని సైదులు, కైతపురం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ మృతికి అమిత్ రెడ్డి ఘన నివాళి

**రూ. 15వేలు ఆర్థిక సాయం అందజేత**

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి శ్రీధర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అమిత్ కుమార్‌రెడ్డి బుధవారం ఆగ్రామంలోని శ్రీధర్ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. 15వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్దుడు ట్రస్ట్ ఉయ్యాల నరేష్, జనపాల శ్రీను, దుబ్బ గోపాల్, మర్రి యాదగిరి, రమేష్, సురేష్, సోమనబోయిన మహేష్, రూపని నర్సింహ్మా, శివ తదితరులు ఉన్నారు.

# సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యం

*చిట్యాల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:*



బస్తీచలో కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో పెద్దబాయిగూడెంలో 102 బూత్‌లో ప్రచారం నిర్వహించారు. సుస్థిర పాలన ప్రధాని నరేంద్రమోడీ బిజెపి తోనే సాధ్యమని అన్నారు. కేంద్రం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పాపని వనజా వాసుదేవ్, మండల సహాయం ఇంచార్జి జయారపు రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, మహిళా మోర్చా పట్టణ ఉపాధ్యక్షురాలు గుజ్జరి అరుణ తదితరులు ఉన్నారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా కొండగడుపుల ఎల్లయ్య ఎన్నిక

తుంగతుర్తి ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):



తుంగతుర్తి మండలానికి చెందిన ప్రజాజ్యోతి రిపోర్టర్ కొండగడుపుల ఎల్లయ్య డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ డీజేఎఫ్ సూర్యపేట జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లో నిర్వ హించిన డీజేఎఫ్ జాతీయ నాల్గవ మహాసభలలో నూతన అధ్యక్షునిగా ఎన్నికైనట్లు జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లయ్య ఎన్నిక పట్ల మండల సహచర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయికి జైలు శిక్ష, జరిమానా

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అయిన తామర స్వామి అనే వ్యక్తిపై గతంలో కేసు నమోదు కాగా మంగళవారం జైలు శిక్ష జరిమానా విధిస్తూ ఆలేరు జేఎఫ్ సీఎం కోర్టు జడ్జీ సూర సుమలత తీర్పును వెల్లడించారు. అప్పటి ఎస్సై రాజశేఖర్ రెడ్డి 2015 సంవత్సరంలో స్వామిపై 304(ఏ) ఐపిసి సెక్షన్‌పై కేసు నమోదు చేశారు. సుమారు 9 సంవత్సరాల పాటు కోర్టులో కేసు కొనసాగుతూ మంగళవారం తీర్పు వెల్లడైంది. స్వామికి ఒక సంవత్సరం జైలు, రూ. 2వేలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. స్వామి హనమకొండ మండలం పైడిపల్లి వాసి.

## ప్రత్యేక పాలన అధికారిని సన్మానించిన కురుమ సంఘం ఉపాధ్యక్షులు జూకంటి శ్రీను

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం సోమారం గ్రామానికి ప్రత్యేక పాలనాధికారిగా వచ్చిన వెటర్నరీ డాక్టర్ భాస్కర్‌ను, సోమారం గ్రామ కురుమ సంఘం ఉపాధ్యక్షులు జూకంటి శ్రీను, గ్రామస్తులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేటి నుంచి గ్రామపంచాయతీ కార్యాలయలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుందని ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గెజిటెడ్ అధికారులకే పంచాయతీ పాలన బాధ్యతలు అప్పగించారన్నారు. గత గురువారంతో పంచాయతీ పాలకవర్గం 5 సంవత్సరాల పదవి కాలం పూర్తయిందని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించామని, ప్రజలు ప్రజాపాలనకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ యాదగిరి, గ్రామపంచాయతీ సెక్రెటరీ నజీరుద్దీన్, అంగన్వాడీ టీచర్ భూలక్ష్మి, ఆశా వర్కర్ హేమలత, ఫీల్డ్ అసిస్టెంట్ మన్నెమ్మ, జూకంటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు అనుమతి కోసం వినతిపత్రం

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌గా వచ్చిన చంద్రారెడ్డికి బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో యువకులు సన్మానం చేశారు. కాకల నవీన్ కుమార్, రంగ నరేష్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. పాముకుంట గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురించి స్పెషల్ ఆఫీసర్ చంద్రారెడ్డికి అనుమతి కోసం వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా గ్రామ యువకులు గొడుగు మహేష్, కాకల నవీన్, రంగ నరేష్, గొడుగు గణేష్, గ్రామ యువకులు అందరూ పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి శిక్షణకు అనుమతి ఇవ్వాలి

- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఆర్ఎంపి, పిఎంపి సంఘం వినతి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వం శిక్షణ అందించి వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి.భుజంగరావు, డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ హుజూర్‌నగర్ పర్యటనకు వచ్చిన మంత్రులు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు బుధవారం వినతిపత్రం అందిచారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి, పిఎంపిల సంఘం జిల్లా అధ్యక్షులు పి.భుజంగరావు, డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీలు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ 2003 లో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపి, పిఎంపిల శిక్షణ వెంటనే ప్రారంభించాలని కోరారు. శిక్షణకోసం ప్రభుత్వం 2009 జీవోను అమలుచేసి బడ్జెట్‌లో నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి ఎన్నోసార్లు సమస్యను తీసుకు రావడం జరిగిందని ఈ విషయంలో సానుకూలంగా స్పందించి ఆర్ఎంపి, పిఎంపిలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల, మఠంపల్లి, హుజూర్ నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు, పాలకీడు, గరిడేపల్లి, ఆర్ఎంపి, పిఎంపి సంఘం నాయకులు, అధ్యక్షులు సిహెచ్.ఉపేంద్ర ప్రసాద్, షేక్ షంషుద్దీన్, షేక్ బాబు, సిహెచ్.వెంకటేశ్వర్లు, మధిర బ్రహ్మారెడ్డి, పి.పిచ్చయ్య, షేక్ చాంద్‌మియా, ఆత్కూరి శ్రీనివాస్, షేక్ మీరా, పి.బ్రహ్మం, కోటేశ్వరరావు, ఎండి. ఖాజామొయినుద్దీన్, లింగయ్య, బాసా రామారావు, కొమ్ము శ్రీను , అమీనా, క్రాంతికుమార్, సీతారామరాజు, ప్రకాశ్, హనుమంతు, సిహెచ్.వినోద్, రమేష్, వి.నాగేశ్వరరావు, సీతారాములు, నాగుల్‌మీరా, ఇమ్మా నియేల్, ఇతర ఆర్ఎంపి, పిఎంపిలు పాల్గొన్నారు.

## ఏలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు





జిల్లా ఎస్పీ చందనాదీప్తి

(ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ)

ఎటువంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా అలవాటు ఫార్మింగ్ (డ్రగ్స్ విక్రయిస్తున్నందున, ఇటీవల ఒక మెడికల్ షాప్ పైన కేసు పెట్టడం జరిగిందనీ, ఎటువంటి మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజెక్షన్‌లు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనాదీప్తి హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కెమిస్ట్,(డ్రగ్గిస్ట్) యజమానుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి మెడికల్ షాప్ యజమానులు సంబంధిత నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించుటకు నియమ నిబంధనల ప్రకారం లైసెన్స్ ఉండాలని, లైసెన్స్ ప్రకారమే మందులు విక్రయించాలని తెలిపారు. ఎలాగైతే షెడ్యూల్ హెచ్,హెచ్1,యక్స్ ప్రకారం సంబంధిత లైసెన్స్ కలిగివున్న వారు మాత్రమే సంబంధిత మందులు విక్రయించాలన్నారు. ఏవరైన డ్రగ్ లైసెన్స్ లేకుండా ఔషధాలను విక్రయించినట్టే స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. 18(సి) ప్రకారం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940లోని సెక్షన్ 27(బి)(ఠి) ప్రకారం సంబంధిత లైసెన్స్ ప్రకారం బిల్ నంబర్,డాక్టర్ పేరు, వినియోగదారుని పేరు డ్రగ్ పేరు, అన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలి లేని యడల శిక్షారులు అవుతారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు నిబంధన ప్రకారం నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్ దాసు,సిఐలు రుద్వీర్‌కుమార్, శ్రీను, కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిపోలు వెంకటపతి,మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల తహసిల్దార్ కార్యా లయాన్ని బుధవారం భువనగిరి ఆర్డిఓ అమరేందర్ ఆకస్మిక తనిఖీ చేసి కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈనెల 15 వరకు జరిగే పారిశుద్ధ్య వారోత్సవాల్లో పాల్గొని, మండలంలో జరిగే సమ్మక్క సరక్క జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్ యాదవ్, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, గుట్ట రూరల్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, ఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లేపల్లి సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

- బహుజన్ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో

తహసిల్దార్‌కు వినతిపత్రం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి సహకార సంఘంలో ఐకెపి ధాన్యం కొనుగోలు 2020-2021 సంవత్సరంలో జరిగిన అక్రమ అవకతవకలపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం నేరేడుచర్ల తహసిల్దార్ సైదులుకు బహుజన్ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఐకెపి 2020-21వ సంవత్సరంలో ధాన్యం ఐకెపి ద్వారా రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యం సంఘం పరిధిలో ఉన్న రైతుల నుండి కొనుగోలు చేయవలసి ఉండగా సంఘ చైర్మన్ మరియు సీఈవో మిల్లు యాజమాన్యం వారితో కుమ్మక్కైదాదాపుగా 1,25,772 బస్తాల ధాన్యం కొనుగోలు చేసి సంఘ పరిధిలోని రైతులు కాకుండా వేరే ప్రాంత రైతుల పేర్లపై సంబంధిత బిల్లులు తయారుచేసి కొంతమంది స్వాహా చేశారని గతంలో కూడా మార్కెట్‌కు చెల్లించాల్సిన నగదు కూడా చెల్లించకుండా కొంతమంది వాడుకోవడం ఆ తర్వాత అడిటర్ వారి హెచ్చరికతో పైఅధికారులు ఆదేశించగా మార్కెట్‌లో వాడుకున్న రూ.5లక్షలు చెల్లించారని ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, మండల అధ్యక్షులు తక్కెళ్ల నాగార్జున, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** గ్రామాల సత్వర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) అన్నారు. ఈనెల 7 నుండి 15 వరకు నిర్వహించే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం మిర్యాలగూడ మండలంలోని తడకమళ్లలో ఆర్డీఓ బి.చెన్నయ్య, తహశీల్దార్, స్పెషలాఫీసర్ హరిబాబు, మిర్యాలగూడ ఎంపిడిఓ, స్పెషలాఫీసర్ గార్లపాటి జ్యోతిలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలతో పాటు, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా మురుగు కాలువలు శుభ్రం చేయడం, మంచినీటి పైపులైన్‌ల మరమ్మతులు, క్లోరినేషన్, మొక్కల సంరక్షణ తదితర కార్యక్రమంలో రోజువారి ప్రణాళికలో భాగంగా అయా గ్రామాల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో సామాజిక ఉద్యమంగా, సామాజిక బాధ్యతతో అన్నిశాఖల అధికారుల సమన్వయంతో చేపట్టాలన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి వంటగదితో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును సమీక్షించారు. ఐసిడిఎస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, పంచాయతీ కార్యదర్శులు బంటు విజయ్‌కుమార్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## -ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి ప్రభాతవార్త :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని తకళ్లపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ మేతరీ శోభ రాణి యేసు తమ సొంత ఖర్చుతో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అంబేద్కర్ పుణ్యమేనని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగంతోనే ఈరోజు మనం పదవులను అనుభవిస్తున్నామని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరు అంబేద్కర్‌కు రుణపడి ఉంటారని అన్నారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతియైన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్, ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు పోతగోని రామస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, హరినాయక్, రవినాయక్, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, పిహెచ్‌సిఎస్ చైర్మన్ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముద్దం రవీందర్ గౌడ్, దేవరకొండ నియోజకవర్గం యువజన కార్యదర్శి సిరసవాడ జగన్, మాజీ ఉపసర్పంచ్ ఇరగదిండ్ల నరసింహ, కర్రే మలప్ప, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాసారపు సిద్ధు, గూటం మహేష్, కొరపాక యాదయ్య, గూటం కృష్ణ, గుటం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా నీటి విడుదలకు మంత్రి ఆదేశం



**పాలకీడు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా నీటి విడుదల చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారని ఎంపిపి భూక్య గోపాల్‌నాయక్,జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్ నాయక్‌లు తెలిపారు. బుధవారం ఎల్ 10, ఎల్ 14, ఎల్‌బినగర్ వరకు కాలువను పరిశీలించారు. పాలకీడు మండలంలో నీటి ఎద్దడి గ్రామాలలో కోమటికుంట, జాన్‌పహాడ్ దర్గా పరిసర చివరి గ్రామాలలో త్రాగునీరు దొరకక అల్లాడుతున్న దృశ్యాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నీటి విడుదల చేయాలని ఆదేశించారని నీరు చివరి గ్రామాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఎన్‌ఎస్పీ అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావు, నాయకులు బుచ చ్చయ్య, శ్రీను, నాగరాజు, సం

# నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం






**హుజూర్‌నగర్, హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్య మని పౌరసరఫరాలశాఖ, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కు మార్‌రెడ్డి, అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో పర్యటనలో భాగంగా హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిని మంత్రులు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి ఆస్పత్రిని పరిశీలించి రోగులకు ఆస్పత్రిలో అందుతున్న వైద్య చికిత్స వివరాల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో నియోజకవర్గవ్యాప్తంగా వైద్య వసతులు, సౌకర్యాల విషయంలో మంత్రులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మారుమూల గ్రామాలు, తండాలనుంచి వచ్చే పేద వర్గాలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందిం చేం దుకు అధికారులు, వైద్యశాఖ సిబ్బంది కృషి చేయాలని కోరారు. వైద్యం అందించి ప్రాణాలు కాపాడే డాక్టర్ వృత్తి పవిత్రమైనదని అన్నారు. హుజూర్‌నగర్ ని యోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వసతుల లేమి, సిబ్బంది, మందులు, ఇతర అవసరాలు అలాగే ఏరియా ఆస్పత్రిలో కావలసిన అన్ని రకాల సేవల వసతుల వివరాలను సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి అందించాలని కోరారు. నియోజకవర్గంలో మోడల్ కాలనీ ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణం కోసం రూ.74.80 కోట్ల నిధులు విడుదల చేశామని త్వరలో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇండ్లు లేని నిరుపేదవర్గాలకు పకా ్క గృహాలు త్వరలోనే అందిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ప్రభుత్వమని చెప్పుకొని చివరి భూముల రైతులకు సాగునీరు అందించలేకపోయారని మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం చివరి భూముల రైతులకు నక ్కగూడెం, బెట్టెతండా లిఫ్టుల ద్వారా నీరు అందించేందుకు రూ.71.53 కోట్లు అందించి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం కింద1800 వ్యాధులకు వైద్యసేవలు అందించేందుకు రూ.487 కోట్లు ఖరు ్చ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆస్ప త్రుల్లో పేదలందరికీ కారో ్పరేట్ వైద్యశాలల్లో అందేసేవలను అందిస్తున్నామని, శానిటేషన్, డ్రగ్స్ కొరత లేకుండా చూడాలని అధికారులను కోరారు. సర్కార్ దవాఖానాలపై పేదరోగులకు విశ్వాసం పెరిగి వైద్యంకోం వచ్చేలా మెరుగైన చికిత్సను అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందనే విషయం ప్రతి ఒక ్కరు గుర్తించాలన్నారు. ప్రభుత్వం ఇటీవలే స్టాఫ్‌నర్సులకు నిర్వహించిన పరీక్షలలో మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు అందించి వైద్య సిబ ్బంది కొరతను తొలగించే విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. అలాగే రాష్ ్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్యాధికారుల నియామకాలు త్వరలోనే చేపడతామన్నారు. జిల్లాకేంద్రమైన సూర్యాపేటలో మెడికల్ కళాశాల సమస్యను త్వరలోనే పరిష్కరించి మెరుగైన వైద్యసేవలు అక్కడి ప్రజలకు అందేలా అలాగే వైద్యవిద్యను అభ్యసిస్తున్న జూనియర్ డాక్టర్‌లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చదువు పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార ్య క్రమంలో రాష్ట్ర వైద్య విధానపరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, హెల్త్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా, హెల్త్ అండ్ ఫ్యామిటీ వెల్ఫేర్ డైరెక్టర్ ఆర్‌వి.కర్ణన్, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, ఎ.వెంకటరెడ్డి, డిఎంఅండ్ హెచ్‌వో కోటాచలం, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్, ఎస్‌పి రాహుల్ హెగ్డే, డిఎస్పీ ప్రకాశ్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి,కౌని ్సలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాలను అదర్శవంతంగా నిర్వహించాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పధోన్నతి పొందిన అంగన్‌వాడీ టీచర్లకు సరిఫ్టికెట్లను మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమతతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యాభ్యాసానికి తొలిమెట్టుగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు బాలబాలికలు మహిళలకు అందజేసి, అంగన్‌వాడీ కేంద్రాలను అదర్శవంతంగా నిర్వహించాలన్నారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత మాట్లాడుతూ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని 29 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తూ ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చడం జరిగిందన్నారు. అందులో పనిచేస్తున్న మినీ అంగన్‌వాడీ టీచర్లకు పధోన్నతి కల్పిస్తూ మెయిన్ టీచర్లుగా అర్డర్ కాపీలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మినీ అంగన్‌వాడీ టీచర్స్ సంఘం



అధ్యక్షుడురాలు వరలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, నజీమాబేగం, రాధిక, మాధవి, లీలాకుమారి, సిహెచ్ పద్మ, సుశీల, జ్యోతి, కవిత, జూనియర్ అసిస్టెంట్ రాములు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఈనెల 16న చేపట్టిన కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడలో పోస్టర్లు అవిష్కరించి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ చేపట్టినట్లు పేర్కొన్నారు. అయన వెంట నగేష్, శంకర్, నర్సింహా, వెంకన్నలున్నారు.

## కోళ్ల పందాలపై అకస్మికంగా దాడి 12మందిపై కేసు నమోదు

**-వివరాలు వెల్లడించిన టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్య**

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణ శివారులోని నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశాల వద్ద గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడిపందాలపై అకస్మికంగా దాడి చేసినట్లు మిర్యాలగూడ టూటౌన్ ఎస్ఐ ఎస్.కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలోని రాజీవ్‌నగర్ శివారు ప్రాంతంలో గత కొద్ది రోజులుగా కోడి పందాలు నిర్వహిసున్నట్లు సమాచారం అందడంతో తన సిబ్బందితో అకస్మికంగా దాడి చేసి ఐదుగురు రాయుళ్లను అదుపులోకి తీసుకోగా మరో 7గురు పరారైనట్లు తెలిపారు. 12మందిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి మూడు పందెం కోళ్లు, 4సెల్‌ఫోన్లు, రూ.2510 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### తలకొప్పుల సైదులు

కాల్వపల్లి(మిర్యాలగూడరూరల్), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లిలో ప్రారంభించిన పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులను కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా వారం రోజుల పాటు అన్ని గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, బడేటి నాగరాజు, అంగన్‌వాడీ టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ, అశావర్కర్ సైదమ్మ, బివికె మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి తెలిపారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం తుర్కపల్లి మండలం ఇబ్రహింపురం గ్రామాలలో పాల్గొన్నారు. డ్రైనేజీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో పారిశుధ్య చర్యలను, మరమ్మత్తు పనులను పరిశీలించారు. నర్సరీలను సందర్శించి ఇంటింటి అవసరాల నిమిత్తము పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. రెవెన్యూ ప్లాంటేషన్ పనులను, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో రికార్డులు అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీ వరకు రోజువారి చేపట్టవలసిన పారిశుధ్య కార్యక్రమాలను, గ్రామాలలో అమలు చేస్తామని తెలిపారు. గ్రామాలలో రోడ్లను శుభ్రం చేయడం, రోడ్లపైన గుంతలు లేకుండా పూర్చివేయడం, రహదారులు, అంతర్గత రహదారుల వెంట ముళ్ల పొదలు, పిచ్చిమొక్కలు తొలగించడం, మురికి కాలువల నీరు సాఫీగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవడం, పబ్లిక్ స్థలాలైన పాఠశాలలు, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాలు, మార్కెట్లు, బస్ స్టాండ్ ప్రాంతాలను శుభ్రం చేయడం, లోతట్టు ప్రాంతాల వద్ద నీరు నిల్వ ఉండకుండా మట్టితో పూడ్చి వేయడం, శిధిలావస్థలో ఉన్న ఇండ్లు, భవనాల శిధిలాలను తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రస్తున్న నలుగుర్గు అరెస్ట్

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం ప్రకాష్‌నగర్ ఏరియాలో గంజాయి విక్రయిస్తున్న నలుగురిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ గోపతి సతీష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..ఈద ులగూడెంకు చెందిన గొర్రెల సాయిశ్రీరామ్, వెంకట్రాది పాలెంకు చెందిన కన్నెబోయిన గణేష్, గాజుల రాజు, గాజుల వంశీలు మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో 50 గ్రాముల గంజాయిని ఇతరులకు విక్రయిస్తుండగా అకస్మికంగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు అక్రమణలపై అర్డీఓకు ఫిర్యాదు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ వాసులు బుధవారం అర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగునాయక్ మాట్లాడుతూ 24ఫీట్ల విస్తీర్ణం ఉన్న రోడ్డు బొడ్రాయి బజారు ఇరువైపులా చేసిన నిర్మాణాలు, చెట్లు, పిచ్చిమొక్కలతో నిండిపోయాయని,..ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమణలు తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో మహేష్, చిరంజీవి, రాజు, లాలు ఉన్నాయి.

## గ్రామీణ బంద్ సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బందు భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండలంలోని భీమనపల్లి గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సిఐటియు కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ.. 16వ తేదీన జరిగే దేశ వ్యాప్త బందు కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి, మల్లయ్య, వంశీ, లింగస్వామి, భీమయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు అమలు పరచాలి

వలిగొండ ప్రభాతవార్త:

దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక వలిగొండ మండలం నాగారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కమిటీ సభ్యురాలు బర్ల పార్వతి అధ్యక్షతన గ్రామపంచాయతీ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ.6వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, దివ్యాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణం సౌకర్యం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బర్ల పార్వతి, అధ్యక్షులుగా ఆనగంటి రేణుక, ఉపాధ్యక్షులు రావుల అనిత, ప్రధాన కార్యదర్శిగా గొల్ల శ్రీను, సహాయ కార్యదర్శిగా యాదయ్య, కోశాధికారి తాల సావిత్రి, అదేవిధంగా ఎన్‌పిఆర్‌డి మహిళా విభాగం



గ్రామం కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలు బర్ల పార్వతి, ఉపాధ్యక్షురాలు రావుల అనిత, ప్రధాన కార్యదర్శి తలా సావిత్రి, సహాయ కార్యదర్శి కట్ట ఉమా, కోశాధికారి ఆనగంటి రేణుకలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్రే సైదులు, కర్రే శ్రీహరి, బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చమురుపైపు లైన్ల మార్గంలో జాగ్రత్తలు పాటించాలి

## ఆర్డీవో జగన్నాధరావు

రామన్నపేట, ఫిబ్రవరి7 (ప్రభాతవార్త)

గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఇతర చమురు పైపులైన్ల మార్గంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చౌటుప్పల్ ఆర్డీవో కె.వి జగన్నాధరావు, ఎచ్పీసిఎల్ డి.జి.ఎం టి.రఘుపతి, గెయిల్ డి.జి.యం యోగేష్ గౌతమ్‌లు తెలిపారు. మండలంలోని బోగారం గ్రామ సమీపంలో ఎచ్పీసీఎల్, గెయిల్ ఆధ్వర్యంలో ఆఫ్ సైట్ మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పైపులైన్ల మార్గంలో 18మీటర్ల వెడల్పున బోర్ వేయడం, సాగునీటి పైపులైన్ల కోసం తవ్వకాలు చేపట్టవద్దని, బేస్మెంట్లు చెట్లు నాటడం కాలువలు తవ్వడం వంటివి చేయరాదని సూచించారు. గ్యాస్ చమురు పైపులైను ప్రమాదవశాత్తు లీకేజీ అయితే ప్రజలు కంపెనీ సిబ్బంది, సంబందిత అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పైపులైన్ ప్రాంతాల ప్రజలకు, రైతులకు (సైడ్ మాక్ డ్రిల్) కళ్ళకు కట్టినట్లుగా క్షేత్రస్థాయిలో ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. వ్యక్తిగత భద్రతా పరికరాలను ప్రదర్శించి కళాకారులతో వారి పైపులైను రూటును, దాని భద్రతను కళాకారులతో ఆటాపాటా ద్వారా చూపించారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తుందనే అవకాశం ఉంటే వెంటనే అప్రమత్తమై దూరంగా



వెళ్ళిపోవాలని, పైపులైనుకు నష్టంవాటిల్లితే భారీ అగ్నిప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. మండలంలో ఉత్తటూరు, ఇస్కిళ్ళ, జనంపల్లి, రామన్నపేట, నీర్నెంల,బోగారం, నిధాన్‌పల్లి, సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాల మీదుగా ఈ పైపులైన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజరు శ్రీలక్ష్మి, డి.సీ.ఎచ్.ఎస్.వో ఇన్స్పెక్టర్ వి.పూర్ణచందర్‌రావు, గౌతం కుమార్, అశోక్‌రెడ్డి, సి.హెచ్ కృష్ణారెడ్డి, శ్రీదేవి, సి.ఐ ఎన్.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎం.పి.డి.వో జలేంధర్‌రెడ్డి, ఈఈ కరుణాకర్, ఏ.డి.ఈ కరుణాకర్‌రెడ్డి, ఎం.శర్మ తదిరులు పాల్గొన్నారు.

# 30పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వినతి

మోతె,7ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును 30 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని బుధవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను జిల్లా పర్యటనలో భాగంగా కోదాడలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంగుండా జాతీయ రహదారి వెళుతుండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, 29 గ్రామ పంచాయతీలు ఉన్న మోతె మండలంలో రోడ్డు ప్రమాదాలు,అనారోగ్య రీత్యా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతోపాటు ఉర్లుగొండ గ్రామంలో గ్రామీణ వైద్యశాలను 20పడకల ఆసుపత్రిగా పరిమితి పెంచాలని, మండలంలోని గ్రామీణ వైద్యశాల యొక్క పరిమితిని పెంచి సిసి రోడ్ల నిర్మాణం, ప్రహరీగోడ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, ఎంపిపి ముప్పాని ఆశ,జెడ్పీటిసి పందిళ్ల పుల్లారావు, మామిడి వెంకటేశ్వర్లు,మండ ల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ మాజి పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు సన్మానం

పెన్‌పహాడ్,7ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని లింగాల గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్‌గా, వార్డు మెంబర్లుగా పరిపాలన సాగించి పదవీకాలం ముగిసిన సందర్భంగా పాలక వర్గానికి వైస్ ఎంపిపి గార్లపాటి సింగారెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి ఎర్రంశెట్టి కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ధారవత్తు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వీడ్కోలు సన్మానాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా సర్పంచ్‌గా మామిడి వెంకన్న గ్రామాన్ని మాజి మంత్రి ,స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. వెంకన్నకు వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్ కూడా సహకరించారని, అందువల్లే గ్రామంలో అభివృద్ధి జరిగిందన్నారు. మాజి సర్పంచ్ మామిడి వెంకన్న మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సహకరించిన పాలకవర్గానికి ,తనకు వీడ్కోలు పలికిన ప్రతి ఒక్కరికీ



అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గార్లపాటి నిర్మల,మాజి సర్పంచ్ సతీమణి నాగమణి,గ్రామ కోఆప్షన్ సభ్యులు మామిడి వెంకటేశ్వర్లు, జానకమ్మ, నాయకులు షేక్ మహబూబ్ అలీ, మాజి వార్డు మెంబర్లు కృష్ణయ్య, నాగరాజు, బిక్షం,సోమయ్య, వెంకన్న,పుల్లయ్య, తదితరులు ఉన్నారు

# విద్యుత్ ఫీడర్ మరమ్మత్తులో ప్రమాదం

## ..ఇరువురికి తీవ్ర గాయాలు

త్రిపురారం,7ఫిబ్రవరి,(ప్రభాతవార్త):


త్రిపురారం సబ్ స్టేషన్‌లో ఫీడర్ మరమ్మత్తులో భాగంగా విధులు నిర్వహిస్తున్న ఇరువురు ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్‌కు గురయ్యారు. వివరాల్లోకి వెళితే ...మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ముకుందాపురం ఫీడర్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో మరమ్మత్తుల నిమిత్తం అక్కడ విధినిర్వహిస్తున్న ఆపరేటర్ ద్వారా ఎల్‌సి తీసుకొని ముకుందాపురం ఆపరేటర్ ముడి నాగయ్య,ఆర్టిజన్ అశోక్‌లు మరమ్మత్తులు చేపడుతుండగా,ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా ట్రాన్స్ ఫార్మర్‌లో మంటలు వ్యాపించడంతో ట్రాన్స్‌ఫార్మర్ స్థంభంపై ఉన్న అశోక్, నాగయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే విధుల్లో ఉన్న శ్రీనివాసరావు అక్కడినుండి పరారైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేసి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వెంటనే మిర్యాలగూడకు తరలించగా, అశోక్ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొండకు తరలించినట్లు తెలిపారు. నాగయ్య మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుత ున్నారు.నిడమ నూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన నాగయ్యకు ఇటీవలనే జూనియర్ లైన్‌మెన్‌గా ఉద్యోగం వచ ్చింది .అతనికి సహాయకారిగా ఆర్టిజన్ విధులు నిర్వహిస్తున్న తిరు మలగిరి(సాగర్) మండలం జువి చెట్టు తండాకు చెందిన సపావత్ అశోక్ విధినిర్వహాలో ప్రవ ాదానికి గురైనట్లు తెలిపారు. ప్రవ ాదవిషయం తెలుసుకుని ఘట నాస్థలానికి చేరుకున్న ఏఈ రవీందర్‌రెడ్డి క్షతగాత్రులను చికి త్స నిమిత్తం తరలించారు. ప్రవ ాదఘటనపై బాధితుడు జెఎల్‌ఎం ముడి నాగయ్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు.



సూర్యాపేట వార్త

# ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసి

పెన్‌పహాడ్,7ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పెరిక రవీందర్‌ను బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం ఎంపిటిసి కొండేటి పవన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

# మృతుని కుటంబాన్ని పరామర్శించిన టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు

పెన్‌పహాడ్,7ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



పెన్‌పహాడ్ మండల ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లయ్య తండ్రి చలిగంటి రామయ్య గత నెల 31న అనారోగ్యంతో మృతి చెందగా, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి జానయ్య బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఆయనను పరామర్శించి ,మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామయ్య లేని లోటు కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చలిగంటి పిచ్చమ్మ, చలిగంటి స్వప్న,అరవింద్, శైలజ, కవి శ్రీలేఖ, సైదులు, కవి రితిక, కీర్తన్ కుమార్, యూనికె,ఉన్నారు.

# కొలనుపాకలో పారిశుధ్య వారోత్సవాలు

ఆలేరు, (ప్రభాతవార్త):

ఆలేరు మండల కేంద్రం కొలనుపాక మేజర్, శర్బనాపురం, రాఘవపురం పలు గ్రామపంచాయతీలలో పరిధిలో పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా బుధవారం పలు వార్డులలో మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు జ్ఞాన ప్రకాష్, ప్రణయ్, పంచాయతీరాజ్ సెక్రటరీలు, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మి, ప్రసాద్ రెడ్డి, బక్క రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

**ఆలేరు, (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని మహిళా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ కిస్తూకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు పరచాలని, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, గ్యాస్ సిలిండర్ రూ.500లకే ఇస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, అదేవిధంగా మహిళలకు రూ.2500, రూ.5లక్షలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అమలు పరచాలని, గ్రామాలలో బెల్ట్ షాపులను నిషేధించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్తూరు జానమ్మ, చంగసరల జాంగిర్,



బి.నాగమణి, లక్ష్మి, విజయ, జ్యోతి, శోభ, లక్ష్మి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, సిపిఐ టౌన్ కార్యదర్శి గోట్టిపావుల శ్రీనివాసరావు, కృష్ణ చారి, బొడ్డు ఆంజనేయులు, పెద్ద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

### -డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి

**గుండాల (ప్రభాతవార్త):**

నిత్యం ప్రజా సంక్షేమానికి తోడ్పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు ప్రజాధనాన్ని కొల్లగొట్టి రాష్ట్ర ప్రజలపై పన్నులపై భారం మోపిందని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ నేతలు తమ వైఖరి కప్పిపుచ్చుకోవడానికి పనిగట్టుకొని ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇలాంటి పనికిమాలిన ఆరోపణలు మానుకోకపోతే తగిన సమయంలో తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, మాజీ ఎంపీపీ నూనె ముంతల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి కోల్గొండ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజరత్నం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.షరీపోద్దీన్, నాయకులు ఎండి.సిరాజుద్దీన్, ఇమ్మడి దశరథ, బింగి నగేష్, అన్నేపర్తి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పారిశుధ్యం వైపు దృష్టి పెట్టాల్సిందే

### -ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్

**గుండాల (ప్రభాతవార్త):**

సంపూర్ణ పారిశుధ్యం వైపు గ్రామాలను తీర్చిదిద్దడానికి ప్రజాప్రతినిధిలో స్థానిక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. బుధవారం ఆమె మండలంలోని మరిపడగ గ్రామంలో పారిశుధ్య వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో పరిశుధ్య లోపించకుండా ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజల సహకారంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్మికులతో గ్రామాల్లోని మురికి కాలువలను శుభ్రం చేయించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆమె కోరారు. అలాగే మండలంలోని వస్తా కొండూరులో



గ్రామాల్లో అధికారి డాక్టర్ ప్రత్యూష, నూనెగూడం గ్రామంలో పారిశుధ్య వారోత్సవాలను తహసిల్దార్ జల కుమారి, గుండాలలో ఎండిఓ శ్రీనివాసులు పారిశుధ్య వారోత్సవాలను ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పారిశుధ్య వారోత్సవాలను ప్రారంభించి గ్రామాలను వీధులను శుభ్రం చేశారు.

# మోతె పిచ్చిరెడ్డి రాజీనామా చేయడం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదు

**ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):**

ఆత్మకూరు(ఎం) మండలం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ.. కురెళ్ళ గ్రామానికి చెందిన డీఎల్‌డీఏ మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం ఎలాంటి నష్టం లేదని, బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ అని, గత పది సంవత్సరాల క్రితం పార్టీలో చేరిన పిచ్చిరెడ్డికి ఆలేరు అసెంబ్లీ మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో డీఎల్‌డీఏ పదవి పొంది వారిని విమర్శించే స్థాయి నీది కాదని, గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లోపాయికారీగా అమ్ముడు పోయి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన అంటున్న నీకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, పదవి వ్యామోహం ఉంటే కాంగ్రెస్ పార్టీలోకి కానీ బీఆర్ఎస్ పార్టీ మీద నిందలు వేయడం సరికాదని, ఆత్మకూరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో నీవు చేసిన పొరపాట్లు అందరికీ తెలుసు అని, నీవు నీతో పాటు ఉన్నవారు ఎమ్మెల్యే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయలేదని, పార్టీకి పనిచేయలేదని వారు



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేశం, రైతు సమన్వయ సమితి మాజీ మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి గడ్డమీది రమేష్, ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, కురెళ్ళ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, కురెళ్ళ మాజీ సర్పంచ్ ఉప్పల నర్సింహ, సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్, కురెళ్ళ రమేష్, కురెళ్ళ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కోరె వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# బాల మందిరం పోస్టర్ ఆవిష్కరణ

**ఆలేరు, (ప్రభాతవార్త):**



సంఘమిత్ర సేవా సమితి ఉచిత ట్యూషన్ బాల మందిరం ఆలేరు మండల ఇంచార్జ్ కళ్ళ సిద్ధులు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గెస్ట్ హౌస్ ఆవరణంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘమిత్ర సేవా సమితి(అమ్మా, నాన్న, ఆచార్య) అనే నినాదంతో 12 సంవత్సరాలలోపు పిల్లలకు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ కంతుల శంకర్, బోడ నరేష్, కోరుటూరి ఉపేందర్, రాంచర్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియ ఖర్చులకు ఏజేఆర్ ఫౌండేషన్ చేయూత

**వలిగొండ (ప్రభాతవార్త):**



మండలంలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన శంకరి మల్లయ్య మృతిచెందగా అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం అందజేశారు.

# క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం అందించిన తోటి మిత్రులు

**వలిగొండ (ప్రభాతవార్త):**



ప్రాణాంతకరమైన గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పట్టణానికి చెందిన గోగు కుమార్ మిత్రుడు ఆవేదనను అర్థం చేసుకున్న 10వ తరగతి 2002-2003 బ్యాచ్‌కు చెందిన మిత్రులు మేము సైతం అతనికి అండగా ఉంటాము అని అతని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50వేలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఆనందంలో కాదు ఆపదలో కూడా తోడు ఉంటాము అని నిరూపించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ బాబా, ధ్యనబోయిన స్వామి, మిర్యాల శ్రీనివాస్, బోల్లు వలిబాష, గొలనుకొండ నరేష్, కూర వలయ్య, రామకృష్ణ, కాలనీవాసులు బత్తిని బాలశెట్టి, బల్గూరు నరేష్ రెడ్డి, వనం నరేష్‌లు పాల్గొన్నారు.

# కార్మికుల సమ్మె బంద్‌ను జయప్రదం చేయండి

<u>నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త</u>

కే ంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్‌ఆధ్వర్యంలో ఈనెల 16న అఖిల భారతస్థాయి కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని నేరేడుచర్ల సిఐటియు మండల కార్యదర్శి నీల రామ్మూర్తి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి నాగినికి సమ్మె నోటీస్ అందజేసి అనంతరం ఆశ వర్కర్ల సమావేశంలో మా ట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత ్వం ఆశలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని కోరారు. 45వ ఎల్ఐసి సిఫారసుల ప్రకారం ఆశాలను



కార్మికులుగా గుర్తించాలని ఆయన కోరారు. ఈనెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయ ప్రదం చేయాలని కోరారు. ఆశ వర్కర్లు తులసి, సీతమ్మ, మంజుల, లక్ష్మి, ఎ.సీత, రజిత, పావని,యశోద,లలిత, కవిత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లి సహకార సంఘం ఇంఛార్జ్ చైర్మన్ రంగారెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన మండలపార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి

<u>నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త</u>

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి సహకార సంఘం ఇంఛార్జ్ చైర్మన్ రంగారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా మండల కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్ ్వనించారు. ఈ సందర్భంగా చిన వెంకటరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అన్ని రంగాలలో వెనుకబడిందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖమంత్రికెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా అవినీతి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఒక్కొక్కరుగా గద్దె దిగుతున్నారని బిఆర్ఎస్ పార్టీ



కనుమరుగవడం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సి లర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగు నాగయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్లు చలసాని శ్రీనివాసరావు, కొడాలి భాస్కర్‌రావు, నాయకులు కట్టరామారావు, చింతమల్ల సైదులు, పారేపల్లి సత్యనారాయణ, రమావత్ పాండునాయక్, రాచకొండ అజయ్, ఆకారపు వెంకటేశ్వర్లు, పల్లపురెడ్డి, నక్క రమాదేవి, సైదానాయక్, చిత్తనూరు సత్యనారాయణ, పగిడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో బంగారు పతకం పొందిన మేళ్లచెరువు విద్యార్థిని గౌతమి

<u>మేళ్లచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త</u>

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గరిడేపల్లి గౌతమి 11వ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో కాటా విభాగంలో బంగారు పతకం, స్పారింగ్ విభాగంలో సిల ్వర్ పతకం మొత్తం ఏకధాటిగా రెండు పతకాలు దక్కించుకుంది. ఖమ్మంలో బంజారాసప్తపది గార్డెన్‌లో జరిగిన ఈ కరాటే నేషనల్‌పోటీలలో పాల్గొని గౌతమి రెండు పతకాలు పొందడంతో మేళ్లచెరువు మండలం అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గౌతమిని అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు పొనగండ్ల నారపురెడ్డి, కరాటే మాస్టర్ సుల్తాని వెంకటేశ్వర్లు,



తల్లిదండ్రులు గరిడేపల్లి ఈశ్వరమ ్మ వీరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిల్లేపల్లి సహకార సంఘం ఇంఛార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రంగారెడ్డి

<u>నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త</u>

చిల్లేపల్లి ప్రాథమిక సహకార సంఘం ఇంఛార్జ్ చైర్మన్ గంట రంగారెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సహకారసంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్ తన పదవికి రాజీనామా చేయడంతో జిల్లా సహకార సంఘం అధికారి ఎన్.శ్రీధర్ సహకార సంఘం వైస్ చైర్మన్ గంట రంగారెడ్డికి ఇంఛార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సహకార సంఘం సీఈఓ నాగరాజు రంగారెడ్డి ఉత్తర్వుల పత్రం అందజేయగా స్వీకరించి బాధ్యతలు చేపట్టారు. ఇంఛార్జ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రంగారెడ్డిని అభినందిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.సహకార సంఘం డైరెక్టర్లు పల్లపురెడ్డి రమణారెడ్డి, వెంకయ్య, గంగరాజు, సైదులు, శ్రీనులు ఇంఛార్జ్ చైర ్మన్ రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాశ్, మాజీ సింగిల్ విండో చైర్మన్లు చలసాని శ్రీనివాసరావు, కొడాలి భాస్కర్‌రావు, నాయకులు కట్ట రామారావు, చింతమల్ల సైదులు, పారేపల్లి సత్యనారాయణ, రమావత్ పాండునాయక్, రాచకొండ అజయ్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు జామెంట్రీ, పెన్నులు పంపిణీ

<u>నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త</u>



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 27 సంవత్సరాలు సుదీర్ఘకాలం ఉద్యోగం చేసిన సిరికొండ రాములు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు, కోడలు సిరికొండ అనిల్‌కుమార్ భాగ్యలక్ష్మిలు 10వ తరగతి విద్యార్థులకు సుమారు రూ.3 వేలు ఖరీదు చేసే జామెంట్రీ బాక్స్‌లను, పెన్నులను బుధవారం అందజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, శా ్యంసుందర్, యాస్మిన్, హుస్సేన్ జయప్రకాశ్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, సిఆర్‌పి శ్రీనివాసరెడ్డి, సిఆర్‌టి కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చింతబండ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

<u>నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త</u>




నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాల్టీ పరిధిలోని చింతబండ ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలు గుంటి జ్యోతికి డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి సహకారంతో రూ.4,500ల ఖరీదైన మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవ లను అందిస్తుందని తెలిపారు. ఈ మైక్‌సెట్ వలన విద్యార్థులలో మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందని, పిల్లలకు పాటలు, డ్యాన్స్ మొదలైన కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, క్లబ్ సభ్యులు విశ్వనాథ్, ఉపాధ్యాయులు కె.ప్రసాద్, ఐఈఆర్‌పి ఉపాధ్యాయులు జ్యోత్న, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు తిరునాళ్ల జాతరకు రూ.3 లక్షల 19 వేలకు దక్కించుకున్న లడ్డు పాట

<u>మేళ్లచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త</u>

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన మహాశివరాత్రి తిరునాళ్ల జాతరలో 5 రోజుల పాటు లడ్డు ప్రసాదములు అమ్ముకునేందుకు హక్కు పొందే బహిరంగ వేలంపాటలో రూ.3లక్షల 19వేలకు గణపవరం గ్రామానికి గాయం వినయ్‌రెడ్డి దక్కించుకున్నారు. బహిరంగ వేలంపాటలో 8మంది డిపాజిట్లు చెల్లించి పాల్గొనగా ఉత్కంఠభరితంగా సాగిన పాటలో వినయ్‌రెడ్డికి లడ్డు ప్రసాదాన్ని హక్కుగల పాట దక్కింది. తనకు ఇట్టి అవకాశం దొరికినందుకు శివపార్వతులకు కృతజ్ఞతలు తెలుపుకొని నమస్కరించుకొని మొక్కుకున్నారు. కొబ్బరికాయలు అమ్ముకునే హకు ్క పొందే పాట ఈరోజు జరగాల్సి ఉండగా కొని ్న కారణాల వల్ల వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాకశివవిష్ణువర్ధనశర్మ,శివ ధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి,



లంకెల నర్సింహారెడ్డి, పాటదారులు, తిరునాళ్ల జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

## -ఎంపీపీ సునీత కృపయ్య

వేములపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలానే సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు కార్యక్రమం చేపట్టిందని ఎంపీపీ పుట్టల సునీతకృపయ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన వేములపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్య వారోత్సవాలు కార్యక్రమాన్ని ఎంపీడీఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అవిరెండ్ల జానయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. మలేరియా డెంద్యూ ఇతర వ్యాధులకు కారణమైన దోమల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక్కటే మార్గం అన్నారు. ప్రభుత్వ అధికారులు, పారిశుధ్య కార్మికులతో పాటు గ్రామప్రజలందరు బాధ్యతయుతంగా గ్రామాన్ని



పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులతో కలిసి మురుగు నీటికాలువలలో పూడికను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రావణ్, బిల్ కలెక్టర్ నరేందర్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని చౌళ్ళరామరంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను బుధవారం ఎంపీపీ దర్శనాల అంజయ్య మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పలు రకాల పారిశుద్ధ్య సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 14 వరకు గ్రామంలో డ్రైనేజీల క్లీనింగ్, చెత్త సేకరణ, పిచ్చి మొక్కల క్లీనింగ్, జెసిబి సహాయంతో చాలా రోజులుగా పేరుకపోయిన చెత్తను క్లీన్ చేయడం, పాతబడిన ఇండ్లను తీసివేయడం లాంటి శానిటేషన్ పనులను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి, ఇరిగేషన్ ఏఈ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నిమ్మనగొటి జోజి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తోట భాస్కర్ రెడ్డి, కమ్మంపాటి సోమన్న, తోట నవీన్ కుమార్, తలపాక శేఖర్, మందుల మహేష్, మందుల రాజు, ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా సంఘ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16వ తేదీన దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు బోల్లు యాదగిరి తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో సమ్మె కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వళ్లంభట్ల శ్రీనివాస్ రావు, బుర్రు అనిల్ కుమార్, గుడెపు ఎల్లయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినముగా ప్రకటించాలని లబండి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ అన్నారు. బుధవారం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించి, యాదాద్రి పుణ్యక్షేత్రంలో బంజారా భవన్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దిరావత్ రవి నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జిల్లా నాయకులు సముందర్ నాయక్ పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణంకు రూ.1,50,000 విరాళం

శాలిగౌరారం ప్రభాతవార్త:



శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం ఇటుకుల పహాడ్ గ్రామ చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగళి రామకృష్ణ గౌడ్ రూ.1,50,000 చెక్కును విరాళంగా అందజేసి తన ధ్రాత్రుత్వాన్ని చాటుకున్నారు. మార్చి 23న శివాలయాన్ని ప్రారంభమించనున్నారు. తాజా మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్, గురజాల మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కోక యాదయ్య, నాయకులు నక్క మల్లేష్, పొన్నెబోయిన వెంకన్న, రాచకొండ గణేష్‌లకు రామకృష్ణ గౌడ్ చెక్కును అందజేశారు.

# తుంగతుర్తి వార్త



## ఓపెన్ టెన్త్‌కు సకాలంలో ఫీజు చెల్లించాలి

### -పొనగండ్ల నారపురెడ్డి

మేళ్లచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పొనగండ్ల నారపురెడ్డి, ఓపెన్ టెన్త్ కన్వీనర్ గురుస్వామి మాట్లా డుతూ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ఉపయోగించుకునేవారంతా ఫిబ్రవరి 21వరకు అపరాధ రుసుములు లేకుండా ఫీజులు చెల్లించవచ్చని, మార్చి 4 వరకు అపరా ధ రుసుముతో చెల్లించవచ్చని తెలియజేశారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్ సైట్ ద్వారా మీసేవా కేంద్రం ద్వారాగానీ, ఆన్‌లైన్ ద్వారాగానీ చెల్లించి ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతా రమాబాయి వేడుకలు

గరిడేపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



గరిడేపల్లిలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రమాభాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీహుజూర్‌నగర్ నియోజకవర ్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ తాను ఒక పూటతిని మరోపూట పస్తులుండి డబు ్బలు కూడపెట్టి అంబేద్కర్ పైచదువులకోసం ఇచ్చి మనం పుట్టక ముందే మన బతుకుల గురించి ఆలోచించిన త్యాగమూర్తి రమాబాయి అని కొనియాడారు. అనంతరం 26 జనవరి రిపబ్లిక్‌డే సందర్భంగా ఢిల్లీ పరేడ్‌లో డప్పువాయించి హుజూర్‌నగర్ నియోజకవర్గం పేరును దేశమంతా వినిపించేలా చేసిన మహిళలకు పేరుపొగు కల్పన, అమరవరపు అనురాధ, చిలక సంధ్య, నన్నెపంగ రమణ, మాస్టర్ అమరవరపు సతీష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపంగ ఉపేందర్, నియోజకవర్గ మాజీ ఇంఛార్జ్ కొండమీది నర్సింహారావు, నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కృష్ణవేణి, తకెళ్ల నాగార్జున, పొట్టెపొగు సతీష్, కొత్తపల్లి రవి, చిన్న అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వీఎం హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్క పల్లి గ్రామంలో గల ఆర్వీఎం హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇట్టి వైద్య శిబిరంలో సుమారు 350 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందజేసినట్టు తెలిపారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న 70 మందిని ఆర్వీఎం హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రేవంత్, సంధ్య, సరియు, మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వంగపల్లి గణేష్ రెడ్డి, పవన్ కళ్యాణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ ఆశ్రమంలో అఖండ నామ సప్తాహంతో పాల్గొన్న రాజాపేట శాఖ సభ్యులు

రాజాపేట (ప్రభాతవార్త):

శ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామి, శ్రీ పాండురంగాశ్రమం భగవత్ సేవా సమాజం రాజాపేట శాఖ సభ్యులు బుధవారం మర్కుక్ ఆశ్రమంలో జరిగిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం అఖండ హరే రామ నామ సప్తాహం కార్యక్రమంలో పాల్గొన్నారు. హరే రామ హరే రామ రామ రామ హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ హరే హరే నామ జపం చేపట్టారు. ఆశ్రమం నిర్మాణం జరిగి 90 సంవత్సరాలు, అదేవిధంగా హరే రామ నామ జపం 100 కోట్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజాపేట శాఖ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు, అదరాసుపల్లి శ్రీధర శర్మ, రాజాపేట శాఖ వారిని ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహిస్తున్న జప కార్యక్రమం ఇతర సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయమని ఆదర్శంగా ఉన్నాయని కితాబిచ్చారు. ఉవతతో పాటు పిల్లలు, మహిళలు కూడా పాల్గొనడం సంతోషకరమైన విషయం అన్నారు. రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజాపేట శాఖ సభ్యులు బల్ల దామోదర్, నమిల బాలకిషన్, బీర్రు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కటకం



లక్ష్మణ్, కటకం ప్రణవి, సోమసాని చంద్రం, చామకూర భద్రయ్య, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, మార్త జగదీశ్వర్, నాళ్ల శేఖర్, ఇమ్మడి శ్రీనివాసులు, పెద్ది సంతోష్‌కుమార్, గంగిశెట్టి రాజు, బుడమ సత్య నారాయణ, బెజుగం శ్రీనివాసులు, అధ్యక్షులు నంగునూరి రాజు, ఉప్పల రమేష్ తదితరులున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చల్లూరు కురుమ సంఘం కమిటీ ఎన్నిక

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం చెల్లూరు కురుమ సంఘం కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మీస బాలయ్య, అధ్యక్షులుగా చెట్కూరి కుమార్, ఉపాధ్యక్షులుగా బైకని బీరప్ప, చెంచు శేఖర్, మీసా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మీసా కృష్ణ, కార్యదర్శి చాడ బంగారి, చెట్టే వెంకటేశం, ప్రచార సహాయ కార్యదర్శి మీసా మహేందర్, కోశాధికారి దొడ్డి మహేందర్, సలహాదారులు గుమ్మాల మహేందర్, డిడిగ రమేష్, బింగి కరుణాకర్, కార్యవర్గ సభ్యులు దొడ్డి వెంకటయ్య, బింగి కరుణాకర్, బైకాని కరుణాకర్, చిట్కూరి భాను ప్రసాద్, చెంచు వినోద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అన్నదానం మహాదానం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 7:

అన్నదానం మహాదానమని సింగిరికొండ పురుషోత్తం -లలిత దంపతులు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జోగ్యతండాలో ఉన్న సోలిడార్ తెలంగాణ స్కూల్ ఫర్ ది ఇయరింగ్ ఇంపైర్డ్‌లో ఉన్న సింగిరి కొండ పురుషోత్తం -లలిత దంపతులు 36వ వార్షికోత్సవం సందర్భంగా సుమారు 100మంది చెవిటి, మూగ విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు చేశారు. భోజనం ఏర్పాట్లు చేసిన సింగిరికొండ పురుషోత్తం -లలిత దంపతులకు పాఠశాల ఇన్‌చార్జి సురేష్‌కుమార్ వ్యక్తం చేసి వారికి 36వ వార్షికోత్సవ శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు తెలిపి చెవిటి, మూగ విద్యార్థుల సమక్షంలో శాలువాతో బోకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగిరికొండ పురుషోత్తం తండ్రి సింగిరికొండ వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడుతూ సమాజంలో అంగవైకల్యం ఉన్న విద్యార్థులు చదువుకు



దూరం అవుతున్నారని, మూగ, చెవిటి, అంధ విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించడం మంచి శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి కిరాణ మర్చంట్ ప్రొపేటర్ తడకమళ్ల వెంకటేశ్వర్లు శైలజ మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రాజు, సముద్రాల రమేష్ పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్, వెంకటమ్మ, కవిత, రమ్య, విక్టోరియా రంగారెడ్డి తదితరులు

# లక్ష్మక్కపెల్లిలో మినీ మేడారం జాతర

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామ సమీపంలో ఈనెల 21వ తేదీ నుండి మినీ మేడారం జాతర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. బుధవారం వారు విలేకరులకు వివరాలు తెలుపుతూ నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఫణిగిరిగట్టు వేణుగోపాలస్వామి జాతర వేలంలో రూ.80 వేలు ఆదాయం

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయం వద్ద కొబ్బరికాయలు, తైబజార్ నిర్వహణ కోసం బుధవారం వేలం నిర్వహించగా కొబ్బరికాయల షాపుల ఏర్పాటు కొరకు రూ.30వేలు ఆదాయం, తైబజార్ నిర్వహణ కోసం రూ.50వేలు ఆదాయం దేవస్థానానికి లభించినట్లు ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. వేలంలో పాల్గొని షాపులు నిర్వహించుకొనే నిర్వాహకులు నియమ నిబంధనలకు లోబడి జాతర జరిగే5 రోజులపాటు వ్యాపారాలు నిర్వహించుకోవడానికి అనుమతింపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాస్, సీత, అర్చకులు నర్సింహాచార్యులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు...

టేకుమట్ల, ఫిబ్రవరి 07, (ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక పారిశుధ్యం కార్యక్రమంలో ప్రజలు, అధికారులు భాగస్వాములై విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ నెల 07 నుండి 15వ తేదీ వరకు అన్ని గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాలల్లో ప్రజలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలో కుందనపల్లి గ్రామంలో నిర్వహించిన వారం రోజుల పాటు సాగే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. కొద్దిసేపు ప్రజలు అధికారులు, నాయకులతో కలిసి రోడ్లు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ప్రజలు తప్పక భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఉన్న అన్ని రోడ్లు, డ్రైనేజీలను ప్రతీ రోజూ శుభ్రం చేయాలని జీపి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనిత, ఎంపిఒ సురేష్ ప్రభుత్వ అధికారులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

మరిపెడ,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త

ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని భూక్యతండా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ అన్నారు. బుధవారం గ్రామ కార్యదర్శి యామిని ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీపిలో శానిటేషన్ పనులకు సంబందించి అన్ని వివరాలు తెలుపాలని, సదరు పనులు సక్రమంగా నిర్వహించని పక్షాన చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారిపై పాడి పశువులను కట్టివేయరాదని, అలా కట్టివేస్తే జరిమానా విదించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాలోతు బీకు, తండా వాసులు జర్పుల కిషన్, మాలోతు రామన్న, వెంకట్రాం, సక్రు, భావ్‌సింగ్, ప్రభాకర్, తిరుపతినాయక్, అంగన్వాడిలు, ఆశా వర్కర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రసాంకేతిక రంగాలలో ముందుకెల్లాలి

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త

నేటి కాలంలో విద్యార్థులు శాస్త్రసాంకేతిక రంగాలలో ముందుకెల్లాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రెనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు సంయుక్త భాగస్వామ్యంతో సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిశీలన విధానాన్ని పెంపొందించుకోవాలన్నారు. శాస్త్రసాంకేతిక రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారు కావాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాగా ఐలయ్య, నాగరాజు, హరీష్, స్వరూపరాణి, శ్రీవాణి, యాకమ్మ, శ్రీనివాసరావు, మోహన్‌రావులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ రాకేష్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, డిఆర్‌పి సదయ్య, ఉపాధ్యాయులు చాంప్లా, వెంకటేశ్వర్లు, సునీత, ప్రవీణ్ పాల్గొన్నారు.

# రూరల్ సిఐ వేణుగోపాల్‌ను కలిసిన నాయకులు

రాజాపేట (ప్రభాతవార్త):




రాజాపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం యాదగిరిగుట్ట రూరల్ సిఐ వేణుగోపాల్‌ను పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, మాజీ సర్పంచి గుంటి మధు సూదన్ రెడ్డి, ఎర్రగోకుల రాజు, ఎండి.యూసుఫ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# సీఐ ధనుంజయను కలిసిన మండల యువజన కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 7:



కొండమలేపల్లి పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ధనుంజయను కాంగ్రెస్ అధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, వినోద్, కృష్ణా, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు నష్టం చేసిన కెసిఆర్

## 8 టిఎంసిల నీటిని అప్పనంగా ఏపీకి అప్పగింత



**కోదాడ రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కృష్ణా జలాలు రాష్ట్రాల మధ్య పంపిణీకి సంబంధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజలు అపారంగా నష్టపోయారని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వంద పడకల వైద్యశాలకు శంఖుస్థాపన చేసిన అనంతరం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల పంపిణీ ప్రాజెక్టు నిర్మాణాలపై కెసిఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. 2014లో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన అనంతరం తెలంగాణకు 552 టిఎంసిల కృష్ణా జలాలు రావాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం కెఆర్ఎంబి వద్ద తెలంగాణకు 299 టీఎంసిలు మాత్రమే తీసుకుని ఆంధ్రాకు 550 టిఎంసిలు అప్పగించాడని విమర్శించారు. కెసిఆర్, జగన్‌మోహన్‌రెడ్డి మంచి మిత్రులు అన్నారు. వారు సమావేశమైన ప్రతిసారి కృష్ణా నదిపై ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడో ఒక చోట అక్రమ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. కృష్ణా జలాలలో ఎడమ కాలువ ద్వారా తెలంగాణకు రావాల్సిన 8 టిఎంసిల నీటిని ఆం ధ్రప్రదేశ్‌కు అప్పనంగా అప్పగించారన్నారు. ఎడమ కాలువలకు వచ్చే కృష్ణా జలాలకు 8 రెట్లు ఎక్కువగా ఆం ధ్రా ప్రాంతానికి అప్పగించిన కెసిఆర్ రెండు టిఎంసిల నీటి కోసం లక్ష కోట్ల పెట్టుబడితో నాణ్యతలేని కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాడన్నారు. లక్ష కోట్ల పెట్టుబడితో పాటు ప్రతి సంవత్సరం పది వేల కోట్లు ఖర్చు అయ్యే విధంగా ప్రాజెక్టు నిర్మాణం చేశాడన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వమంత చెత్త ప్రభుత్వం దేశంలో, ప్రపంచంలో ఎక్కడా చూడలేమన్నారు. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటులో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు ప్రాజెక్టు మొత ం నాణ్యత లోపంగానే ఉన్నటు ్ల నివేదిక ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాస్తవాలను మాట్లాడే కెసిఆర్ మేడిగడ్డ, సుందిళ్ల తదితర బా ్యరేజిల కుంగుబాటుపై నేటికీ పెదవి విప్పడం లేదని ఎద్దేవా చేశారు. నివేదిక ఆధారంగా సంబంధీకులపై చర్యలు ఉంటాయన్నారు. పట్టణంలో నేడు శంఖుస్థాపన చేసిన వంద పడకల ఆసుపత్రి ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందన్నారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో వైద్యశాలలో సిబ ్బంది కొరతను తీర్చనున్నామన్నారు. అదే విధంగా సిటీ స్కాన్ ఏర్పాటుకు, ట్రామా సెంటర్ ఏర్పాటుకు మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# మేం ఫైటర్స్...

## ఆరునూరైన ఈనెల 13న నల్లగొండలో బిఆర్ఎస్ సభ నిర్వహించి తీరుతాం

### మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:** ఆరునూరైనా ఈనెల 13వ తేదిన నల్లగొండలో నిర్వహించతలపెట్టిన బిఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించి తీరుతామని, మేం ఫైటర్స్‌మని రాష్ట్ర రైతాంగ హక్కుల సాధనకు పేగులు తెగేదాక కొట్లాడుతామని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలో ఈనెల 13వ తేదిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ హాజరయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద రాకాసులతోనే కొట్లాడినోళ్ళమని ఈ చిన్న చిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లాంటి వాళ్ళు మాకు లెక్క కాదన్నారు. పోలీస్ యాక్టులు, నిర్బంధాలు సంకెళ్ళు మాకు కొత్తకాదన్నారు. మేం ఫైటర్స్ చివరివరకు ఉద్యమిస్తామన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పిన కాంగ్రెస్ నాయకులు భాగోతం అంతా బట్టబయలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ తీరుతో సాగర్ ఆయకట్టు రైతాంగం మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేజేతులా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పిన నీచులు కాంగ్రెస్ వాళ్ళు అని మండిపడ్డారు. మళ్ళీ ఎదురు దాడి చేస్తున్నాయి. నొక్కులు నొక్కుతిన్నారని విమర్శించారు. సాగర్ డ్యామ్‌పై కేంద్ర బలగాలు మోహరించాయని, కాలు కూడా పెట్టనివ్వడం లేదని పేర్కొన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లాంటి వ్యక్తి ఇరిగేషన్ మంత్రిగా ఉన్న అవగాహన లేదని ఎద్దేవ చేశారు. రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మతిస్థిమితం లేదన్నారు. పోలీసులతో రాజ్యం నడపాలని చూస్తే పతనం తప్పదని హెచ్చరించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని నాటకాలు ఆడితే ప్రజలు ఉరికించి కొడతారన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజి ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ నాయకులు రవీందర్ సింగ్, డాక్టర్ చెరుకు సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాలేశరణ్య రెడ్డి, భువనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండలో బిఆర్ఎస్ సభకు పోలీసుల గ్రీన్‌సిగ్నల్



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇటీవల మాజీ సిఎం కెసిఆర్ తిరిగి పార్టీ కార్యాకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలోనే ఈనెల 13వ తేదిన నల్లగొండలో బిఆర్ఎస్ బహిరంగ సభ ని ర్వ హిం చా ల ని నిర్ణయించారు. ఈ సభకు నల్లగొండ జిల్లా పోలీసులు అనుమతి ఇచ్చారు. ఈవిషయాన్ని జిల్లా ఎస్‌పి తెలిపారు. ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వ కృష్ణా బోర్డుకు అప్పగించడాన్ని జిల్లాఎస్‌పి ఛలో నల్లగొండ సభ నిర్వహిస్తున్నామని ఇటీవలే మాజీ సిఎం కెసిఆర్ చెప్పిన విషయం తెలిసిందే ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి భారీ ఎత్తున జనాన్ని సమీకరించాలని నేతలకు స్పష్టం చేసిన గులాబీ దళపతి 12 నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించారు. గ్రామాల్లో చర్చించేందుకు వీలుగా యువత ఎక్కువగా తరలివచ్చేలా చూడాలని దిశనిర్ధేశం చేశారు. ఈనెల 13వ తేదిన నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బుధవారం టిఆర్ఎస్ నాయకులు ఎస్‌పి చందన దీప్తి కలిసిన వినతి పత్రం అందజేశారు. ఎస్‌పిని కలిసిన వారిలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్, నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, సభ సమన్వయకర్త రవీంద్రసింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఆర్‌వో మాలే శరణ్యారెడ్డి, టౌన్ పారీన అధ్యక్షులు భోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్ధన్‌రావు, మెరుగు గోపి, సుంకి రెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం : కోమటిరెడ్డి



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

భక్తుల కొంగుబంగారంగా నిలిచి కోరిన కోరికలు తీరుస్తున్న తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం సచావాలయంలో ఆయన బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. చెర్వుగట్టుకు తరలి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షాలను పొందాలని కోరారు. అన్ని శాకల అధికారులు సమన్వయంతో భక్తులకు అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం, అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, జిల్లా, నియోజకవర్గ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, నల్ల వెంకన్న, సాగర్ల సైదులు, వారాల రమేశ్, వెంకన్న, నేతగాని కృష్ణ, గడుసు శశిధర్, శివ, గిరి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్‌డిపోకు పూర్వ వైభవం కల్పిస్తాము - కోమటిరెడ్డి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

గత పాలకుల నిరాదరణకు గురై ఉమ్మడి రాష్ట్రంలోనే తొలి బస్‌డిపోగా పేరుపొందిన నార్కట్‌పల్లి బస్‌డిపోను ఎత్తివేసి బస్సులను వేరే డిపోలకు మార్చడంతో పాటు బస్టాండ్‌ను కూడా ఎత్తివేయాలనే యోచనతో చేసిన కుట్రలను ప్రజలు ఎంతగా వ్యతిరేకించినా తమ స్వార్థం కోసం చేసిన పనిని ముఖ్య మంత్ర ఇరేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం సరిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఈ విషయాన్ని ప్రస్తావించి బస్సుడిపోను పునరుద్ధరించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన స్థానిక నాయకులతో అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిపోకు చెందిన మూడు బస్సులను పునరుద్ధరించారు. త్వరలో మరో 30 బస్సులు వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు.

# చల్లూరును ఆకస్మికంగా సందర్శించిన అదనపు కలెక్టర్



**రాజాపేట ప్రభాతవార్త:** ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా బుధవారం చల్లూరు గ్రామాన్ని సందర్శించారు. చల్లూర్ గ్రామమంలో ర్యాలీలో పాల్గొని వార్డులలో సందర్శించారు. నర్సరీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి బదిని వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీసర్పంచి వంచ వీరరెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.